


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం — ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 159 | మంగళవారం 17 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 159 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 17 TUESNDAY february 2026 PAGES : 8 Rs :2-00


## చంద్రబాబుతో బిల్‌గేట్స్ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్



అమరావతి:గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్ సోమవారం అమరావతిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వంపై బిల్‌గేట్స్ ప్రశంసలు కురిపించారు. 'నైస్, గుడ్, గ్రేట్ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలంటూ గేట్స్ కొనియాడారు. గేట్స్‌పై ఉన్న గౌరవంతో మంత్రి నారా లోకేశ్‌తో సహా నలుగురు మంత్రులను సీఎం చంద్రబాబు గన్నవరం విమానాశ్రయానికి పంపించి స్వాగతం పలికారు. సచివాలయంలో మొదటి బ్లాకులో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బిల్‌గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబును చూడగానే కారు దిగుతూనే 'హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ'.. అంటూ ముఖ్యమంత్రిని పలకరించారు గేట్స్. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో సహా ఇతర క్యాబినెట్ మంత్రులను బిల్‌గేట్స్‌కు సీఎం చంద్రబాబు పరిచయం చేశారు. బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ సందర్భంగా తన ఛాంబర్‌లోకి వచ్చిన బిల్‌గేట్స్‌కు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి నిలువెత్తు చిత్రపటాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చూపించారు. శ్రీవారి ప్రాశస్త్యాన్ని, తిరుమల క్షేత్రం గొప్పదనాన్ని బిల్ గేట్స్‌కు వివరించారు సీఎం. గేట్స్ ఫౌండేషన్ బృందంతో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ అనంతరం ఆర్టీజీ సెంటర్‌కు గేట్స్‌ను తీసుకెళ్లారు ముఖ్యమంత్రి. తర్వాత ఆ విభాగం పనితీరును వివరించారు. పాలనా వ్యవహారాలు, విపత్తుల్లో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే విషయంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని ఏ విధంగా వినియోగించుకుంటున్నా మనే అంశాన్ని ఉదాహరణలతో సహా వివరించారు ముఖ్యమంత్రి. గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో కుప్పంలో చేపట్టిన సంజీవని ప్రాజెక్టు ప్రోగ్రెస్‌ను ముఖ్యమంత్రి వివరించగా.. దట్స్ నైస్ అంటూ మెచ్చుకున్నారు బిల్ గేట్స్. ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగంపై గ్రేట్ అంటూ గేట్స్ అభినందనలు తెలిపారు. డేటా లేక్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను సులభతరం చేయడంపై బిల్ గేట్స్ హర్షం వ్యక్తం చేశారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు తక్కువ ధరకే అందించగలిగితే.. పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని బిల్ గేట్స్ అభిప్రాయపడ్డారు. అమరావతి రాజధాని ప్రణాళికలను.. బ్లూ-గ్రీన్ కాన్సెప్ట్‌ను, అత్యాధునిక పద్ధతుల్లో ఫ్యూచర్ సిటీగా నిర్మిస్తున్న విధానాన్ని తెలుసుకున్నారు. గ్రేట్‌వర్క్ అంటూ రాజధాని మాస్టర్ ఎ÷-లాన్‌ను మెచ్చుకున్నారాయన. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎలాంటి ప్రణాళికలతో రాజధాని నిర్మిస్తున్నామనే విషయాన్ని వివరించారు సీఎం. రాజధాని ప్రాంతంలో మొత్తంగా గ్రీన్ ఎనర్జీనే వినియోగించే దిశగా.. ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు బిల్ గేట్స్‌కు చెప్పారు సీఎం. అనంతరం మంత్రులు, సెక్రటరీల సమావేశానికి గేట్స్‌ను తీసుకొచ్చారు సీఎం చంద్రబాబు. ప్రభుత్వ పాలసీలు, కార్యక్రమాలు, లక్ష్యాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఉండవల్లిలోని వ్యవసయా క్షేత్రాన్ని పరివృలించారు. అక్కడ పండించిన పంటలను పరిశీలించి అభినందించారు.

## బిల్ గేట్స్ పర్యటనతో ఎపికి పెరిగిన ప్రాధాన్యత

### గేట్స్‌కి స్వాగతం పలకడం ఆనందంగా ఉంది: ఎక్స్ వేదికగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్ పర్యటన రాష్ట్రానికి ప్రాముఖ్యతను తెచ్చిపెట్టింది. ఈ మేరకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్స్‌లో ట్వీట్ పెట్టారు. అమరావతి పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌కు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం ఆనందంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి బిల్‌గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలకడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పేదరిక నిర్మూలన వంటి రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు విశేషమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యానికి చూపుతున్న నిబద్ధతను పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించబోతోందని పేర్కొన్నారు. విద్యారంగంలో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం విద్యార్థులకు ఆధునిక విద్యను అందించడంలో సహాయపడుతుందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ ఆధారిత విద్య, డిజిటల్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధన వంటి విధానాలు విద్యార్థుల నైపుణ్యాలను పెంచడంలో కీలకంగా ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడు తుందని చెప్పుకొచ్చారు. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్ సహకారం ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో కీలక పాత్ర పోషించబోతోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గేట్స్ ఫౌండేషన్ అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను విస్తరించడం, టెక్నాలజీ ఆధారిత ఆరోగ్య సేవలను అందించడం వంటి అంశాల్లో భాగస్వామ్యం కీలకమని అన్నారు. వ్యవసాయ రంగంలో కూడా గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. టెక్నాలజీ ఆధారిత వ్యవసాయం, డ్రోన్ వినియోగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పంటల విశ్లేషణ వంటి విధానాలు రైతుల ఆదాయాన్ని పెంచడంలో సహాయపడతాయని చెప్పుకొచ్చారు. వ్యవసాయాన్ని లాభదాయక రంగంగా మార్చడంలో ఈ భాగస్వామ్యం ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. బిల్‌గేట్స్ అమరావతి పర్యటన ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న టెక్నాలజీ ఆధారిత పాలన, అభివృద్ధి కార్యక్రమాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్ర, స్థిర అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతోందని వివరించారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో గేట్స్ ఫౌండేషన్ సహకారం కీలకమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## కొత్త పార్టీకి శశికళ సన్నాహాలు.. జయలలిత జయంతి రోజున కీలక ప్రకటన!



న్యూఢిల్లీ : తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి, అన్నాడీఎంకే బహిష్కృత నాయకురాలు వీకే శశికళ కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. తన ఆప్తమిత్రురాలి జయంతి రోజైన ఫిబ్రవరి 24న పార్టీ పేరు, జెండా, విధివిధానాలను ప్రకటించే అవకాశం ఉంది. ఈ మేరకు ఆమె తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణపై దృష్టి సారించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా శశికళ తన వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇందులో భాగంగా చెన్నైలోని తన నివాసంలో జిల్లా స్థాయి నేతలు, అనుచరులతో వరుసగా సమావేశమవుతున్నారు. ఈ నెల 18వ తేదీ వరకు ఈ చర్చలు కొనసాగనున్నాయి. ఎంజీఆర్, జయలలిత ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత అన్నాడీఎంకే నాయకత్వం పనిచేయడం లేదని, అందుకే ఎన్నికల బరిలో దిగి మన ఉనికిని చాటాలని మద్దతుదారులు శశికళపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఈ సమావేశాల్లో కొత్త పార్టీని స్థాపించడమా లేక తన సోదరుడు 2018లో రిజిస్టర్ చేసిన 'అన్నా ద్రావిడర్ కళగం' (ఏడీకే) తరఫున అభ్యర్థులను నిలబెట్టడమా? అనే అంశాలపై ప్రధానంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, దక్షిణ తమిళనాడులోని సుమారు 40 నియోజకవర్గాలపై దృష్టి సారించినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే, అక్రమాస్తుల కేసులో శిక్ష పడటంతో శశికళ 2027 వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హురాలు. అయినప్పటికీ, ఆమె ఒక రాజకీయ పార్టీకి నాయకత్వం వహించడానికి చట్టపరంగా ఎలాంటి అడ్డంకులు లేవు. సమావేశాలు ముగిసిన తర్వాత, జయలలిత జయంతికి ముందే శశికళ తన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## విశాఖలో అట్టహాసంగా అంతర్జాతీయ నౌకాదళ ఉత్సవాలు



విశాఖపట్నం: భారత నౌకాదళం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష' నిన్న విశాఖపట్నంలో ఘనంగా ప్రారంభమైంది. మన దేశంలో మూడోసారి జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌కు విశాఖపట్నం రెండోసారి వేదిక అయింది. 2016లో జరిగిన IFR తర్వాత మరోసారి 2026లోనూ విశాఖనే ఎంపిక చేయడం ద్వారా నగర ప్రాధాన్యతను భారత నౌకాదళం మరోసారి చాటిచెప్పింది. ఈ వేడుకలు ఫిబ్రవరి 25 వరకు పది రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమాల్లో సుమారు 50 దేశాల నుంచి 4,000 మంది అతిథులు, 70కి పైగా అత్యాధునిక యుద్ధనౌకలు పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పది రోజులు విశాఖ నగరం నేవీ సిబ్బంది సందడి, యుద్ధనౌకల వెలుగులతో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈసారి ఉత్సవాలు కేవలం ×ఖీ=కే పరిమితం కాకుండా మూడు ప్రధాన కార్యక్రమాల సమాహారంగా నిర్వహిస్తున్నారు. ×ఖీ=తో పాటు ప్రతి రెండేళ్లకోసారి జరిగే 'మిలాన్' మల్టీలాటరల్ నేవల్ ఎక్సర్‌సైజెస్, అలాగే ఇండియన్ ఓషన్ నేవల్ సింపోజియం (ఐఓఎన్ఎస్) కార్యక్రమాలు కూడా విశాఖలోనే జరగనున్నాయి. దీంతో హిందూ మహాసముద్ర పరీవాహక దేశాలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిత్రదేశాలతో సముద్ర భద్రత, పరస్పర సహకారం అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి. నిన్న సాయంత్రం 'మిలాన్' పేరుతో ప్రత్యేక గ్రామాన్ని ప్రారంభించడం ద్వారా ఈ ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ గ్రామంలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాల సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయగా.. విదేశీ అతిథులకు ఇది 'మినీ ఇండియా'గా కనిపిస్తోంది. కాగా, ఫిబ్రవరి 18న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము యుద్ధనౌకలను సమీక్షించనున్నారు. ఫిబ్రవరి 19న ఆర్‌కే బీచ్‌లో నిర్వహించే 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్' అత్యంత వైభవంగా జరగనుంది. ఈ పరేడ్‌కు సీఎం నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. అలాగే ఫిబ్రవరి 21 నుంచి 25 వరకు సముద్రంలో జరగనున్న యుద్ధ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. గతంలో అండమాన్‌కు పరిమితమైన 'మిలాన్' విన్యాసాలను ఈసారి మెరుగైన మౌలిక వసతుల దృష్ట్యా విశాఖకు మార్చడం పర్యాటక రంగానికి ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా భారత నౌకాదళ శక్తిసామర్థ్యాలు ప్రపంచానికి చాటిచెప్పడమే కాకుండా, వివిధ దేశాల యుద్ధనౌకలు, జలాంతర్గాములను దగ్గర నుంచి చూసే అరుదైన అవకాశం ప్రజలకు లభించనుంది.

# పౌరసేవల తీరు ప్రశంసనీయం

- డేటా సంరక్షణ తదితర అంశాలపై ఆరా
- ఆర్టీజీఎస్‌ను బాబుతో కలసి సందర్శించిన గేట్
- టెక్నాలజీ ఆధారిత సేవలపై బాబు వివరణ
- ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు బాగున్నాయని ప్రశంసలు



అమరావతి: డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బిల్‌గేట్స్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న విధానాలను పరిశీలించిన గేట్స్ చంద్రబాబును ప్రశంసించారు. రాజధానిలో 30 శాతం గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక బాగుందంటూ బిల్ గేట్స్ వ్యాఖ్యానించారు. రాజధాని నిర్మాణ తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించగా.. 'గ్రేట్ వర్క్' అంటూ బిల్ గేట్స్ కితాబిచ్చారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న బిల్‌గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సచివాలయంలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్‌ను సోమవారం సందర్శించారు. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని దగ్గరుండి పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు, రాజధాని అమరావతి ప్రాజెక్టుల గురించి బిల్‌గేట్స్ తెలుసుకున్నారు. ఆర్టీజీఎస్‌లోని డిస్‌ప్లే వాల్స్‌పై ప్రజంటేషన్లను పరిశీలించారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానించామని సీఎం వివరించారు. డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఈ సందర్భంగా బిల్‌గేట్స్ కితాబిచ్చారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి, వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు గేట్స్‌కు సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్న తీరునూ పరిశీలించారు. కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్డీపీ పెరుగుదలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్టు తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని బిల్‌గేట్స్ ప్రశ్నించగా.. బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులు భద్రపరుస్తున్నామని, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాలతో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో కొనసాగుతున్న సంజీవని ప్రాజెక్టు అమలు గురించి కూడా ఈ సందర్భంగా బిల్‌గేట్స్ ఆరా తీశారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటిస్ లాంటి పరీక్షల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కుప్పంలో అమలు చేసిన సంజీవని ప్రాజెక్టు చాలా చక్కగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ 'నైస్' అంటూ కొనియాడారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్‌స్టైల్, ఆహారం తదితర అంశాల్లో సలహాలు ఇస్తున్నామని అధికారులు తెలిపారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మరింత మెరుగు పరిచేలా చూస్తున్నామని సీఎం వివరించారు. అందుకు బిల్‌గేట్స్ 'గ్రేట్' అంటూ కితాబిచ్చారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ వివరాలనూ బిల్‌గేట్స్ అడిగి తెలుసుకున్నారు. రాజధాని నిర్మాణ తీరును బిల్ గేట్స్‌కు మఖ్యమంత్రి వివరించగా.. గ్రేట్ వర్క్ అంటూ కొనియాడారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ప్లాట్ల పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం






- ఇదేనా నీ మార్గం బాబులూ ... నిండటానికి నీ జేబులు ...
- వ్యవసాయ భూమికి చిచ్చు.. పేదల గుండెల్లో నిప్పు
- పేదల ఆశలతో ఊహలుసృష్టిస్తున్నావేంటి బాబూ
- ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదలటమేనా నీ ధ్యేయం
- కూటి తో, బట్టల తో కలాన్ని కాసుల కవర్‌తో ఆపెస్తారనుకున్నావా బాబులూ...





రాయల్ జర్నలిజం (బాపట్ల జిల్లా ప్రత్యేక ప్రతినిధి) ఫిబ్రవరి 16: ఇదేందీ.. ఇది.... ఇలా జరిగింది అని అంటూ ప్రజలు అవాక్కు అవుతున్నారు. కూటమి ప్రభుత్వం లో పచ్చని పంట పొలాలకు చిచ్చు ఏల అనేది ప్రతి ఒక్కరి ప్రశ్న? కోట్ల రూపాయిల ధనార్జన కోసం మధ్యతరగతి వారికి కంటి మీద కునుకు లేకుండా చేయటమేన నీ ధ్యేయం బాబూ అంటూ... ఓ బడా రియల్ మోసగాడి పై విమర్శలు కోకొల్లలు గా పిట్టలవాని పాలెం మండలంలో వినబడుతున్నాయి. ప్రశాంతంగా ఉండే మండలంలో ధనార్జన అనే కారు చిచ్చు విజృంభిస్తుంది అనేది అక్కడ ప్రతి ఒక్కరి భావన. ఎన్నడు కని-విని ఎరుగని రీతిలో పేదల పొట్టలు కొడుతున్న బాబు పని తీరు క్రొత్తగా ఉంది అనటంలో నిజముంది. గతంలో రాజకీయ ప్రధమ పౌరులకు పెట్టింది పేరుగా ఉన్న మండలం ఇప్పుడు పేదలు, అమా య కుల డబ్బులు గుం జటానికి పెట్టింది పేరుగా మారింది అని ఆ గ్రామస్తులు పలువురు విమర్శిస్తున్నారు. అంటే ఇప్పటి ప్రజలకు సేవ చేసే పరిస్థితులలో శాసనసభ్యులు ఉన్నా కూడా పిట్టలవాని పాలెం గ్రామంలో పుట్టి పెరిగి రాజకీయంలో నేడు ఉన్నత స్థానంలో ఉన్నాకూడా... బాబు నీ దమ్ము, ధైర్యానికి కి పచ్చని పొలాలు చిత్తు అవుతున్నాయిగా.. పొలం ఉన్న వారికి డబ్బులు ఆశ చూపి కోట్ల రూపాయలు సంపాదించే మీరు పొలం గల్లవారికి మాత్రం కేవలం లక్షల్లోచూపి ... బాబు మాత్రం కొట్లలో కొల్ల గొడుతున్న తీరు చూపరులను విస్మయంని కలిగిస్తుంది. దీనిలో విచిత్ర ఏమిటి అంటే అమ్మిన వారు అమ్మిన ధరకు ఫ్లాట్ కావాలి అంటే అది ఇచ్చిన ధరకు రావటం ఒక చరిత్ర లాగా మిగిలే పరిస్థితి నెలకొంది అని కొందరు అనుకుంటున్నారు. అసలు ఒక్క ప్రభుత్వ నిబంధన కూడా లేకుండా వెంచర్ అంటూ ప్రజల గుండెలకు పంక్చర్ వేసే దుస్థితి నెలకొందని విమర్శలు వినిపిస్తున్నాయి. పిట్టలవాని గ్రామంలో సుమారుగా 11ఎకరాల వెంచర్, చందోలు గ్రామంలో13 ఎకరాల వెంచర్ వేసి సెంటు సుమారు గా 10 నుండి 14 లక్షల రూపాయలకు విక్రయిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. అంటే లాభం ఎంత వస్తుంది అనేది ప్రజలే చూడాలి మరి. అంటే పచ్చని పొలాల్లో అక్రమంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టటం దేనికి తర్ఖానం. వచ్చిన డబ్బు మొత్తం జేబులో వేసుకోవటమే బాబు పని తీరా.. అసలు ఇలాంటి అక్రమ వ్యాపారం జరిపి పేదల కడుపు కొట్టకుండా బుడా అనే శాఖ పెట్టి దానికి ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లను కూడా ప్రభుత్వం నియమించింది. కానీ వీరు కూడా ఇంత అక్రమ వ్యాపారం జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరించటం కి అర్ధం ఏమిటి? కనీసం రెవెన్యూ శాఖ, పంచాయితి శాఖ నుండి పంట పొలాలను నివాస సముదాయం గా మార్చాలి. అంతే కాకుండా రెవెన్యూ శాఖ నుండి వ్యవసాయ పనులకు అవసరానికి ఉపయోగా పడే బోది కాల్వలు, ఆర్ ఓ బి రహదారి పోరంబాకు తదితరం అయినవి చేయలేదు అని ధ్రువీకరణ పత్రం తీసుకోవాలి. అంతే కాకుండా బుడా నిబంధన ప్రకారం ఏర్పాటు చేసిన వెంచర్ లో ఎకరానికి పది సెంట్లు పార్క్ రూపంలో ఏర్పాటు చేసి డ్రైనేజీ వ్యవస్థ కూడా రూపొందిబిచాలి. అంతే కాకుండా రవాణా కు అవసరం అయిన 40 అడుగుల, 30 అడుగుల రోడ్డు ల నిర్మాణం కూడా చేయాలి. అసలు చందోలు గ్రామంలో వేసిన వెంచర్ ఎన్.ఎస్.ఎల్ టెక్స్టైల్స్ అనే పరిశ్రమకు దగ్గరగా ఉంది. దాని వల్ల అనేక గ్రామంలో ప్రజలు బూడిద, ఆరోగ్య సమస్యలతో రోధిస్తున్నారు. అలాంటి స్థానంలో ఇలా వెంచర్ వేసి ఎంత మంది ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్నారు అనేది మిలియన్ డాలర్ ప్రశ్నగా ప్రజల్లో నిలిచింది. అసలు కాలుష్యం అనేది సమీపంలో ఉంచి మధ్యతరగతి వారిని ఇలా ఫ్లాట్ ల రూపం లో కొల్లగొట్టి జేబు నింపుకోవటం ఏంత వరకు సమంజసం ఆని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలా ప్రజలను ఇబ్బంది పెట్టి ప్రభుత్వం ఆదాయం కి గండి కొడుతున్న విషయశీ పై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు ఆగ్రహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిబంధనలు లేకుండా అక్రమ సంపాదన చేస్తున్న వ్యక్తుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో కాలగాట మాడుతూ జేబులు నింపుకుంటున్న ఈ బురిడీ బాబుల పనికి సేవ చేసే నాయకులకు కూడా చెడ్డ పేరు వస్తుంది అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు స్పందించి చెర్యలు తీసుకుంటారో నిమ్మకు నీరద్దినట్లు ఊరకు0టారో చూడాలి మరి.

**(రియల్ ఎస్టేట్ పేరుతో బురిడీ బాబులు బురిడీ కొట్టించిన మరికొందరి అమాయకపు రైతుల యదార్ధ గాథలు, ఈ బురిడీ బాబులు వెంచర్ల పెరుతు చేసే బురిడీల పై సంచలన కథనాలు మీ ముందుకు త్వరలో)**



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 150 అర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు వచ్చిన అర్జీదారుల సమస్యలను పరిశీలించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్**

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 16: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలను పరిశీలించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లాలోని వివిధ మండలాల నుంచి సమస్యల అర్జీలు అందజేయడాని వచ్చిన అర్జీదారుల కు జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో ఆవరణలో అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీలు ఏర్పాటుతో అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీల ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావన స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్



ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలను పరిశీలించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చేయాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. ఈ కార్యక్రమంలో డి యం హెచ్ ఓ, డాక్టర్ ఎస్.విజయమ్మ, సి పి ఓ.ఏ.ఎస్.రాజు, పి డి లు,డ్వామా,డిఆర్డీఏ,మెప్మా, ఐ సి డి ఎస్, గృహ నిర్మాణ సంస్థ,విజయలక్ష్మి,సింగయ్య, పాల్, రాధమాదవి, వెంకటేశ్వర రావు, మార్క్ పేడ్ డి యం.కరుణశ్రీ, డి సి హెచ్ ఎస్.పద్మావతి, డి టి సి. పరందామ రెడ్డి,జి యం.డి ఐ సి.రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల,డి పి ఓ.యల్.ప్రభాకర్ రావ్,డి ఈఓ.శ్రీనివాస్,బి.సి. గిరిజన సంక్షేమ శాఖల అధికారులు శివలీలా, అబ్బులు, డి యల్ డి ఓ.విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాగాలంకరణ దర్శనం మోక్షదాయకం

రాయల్ జర్నలిజం (శ్రీశైలం), ఫిబ్రవరి 16: భూకైలాసంగా



విరాజిల్లుతున్న శ్రీశైల పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి రోజు లింగోద్భవ సమయంలో జరిగిన పాగాలంకరణ చూడటం మోక్షదాయకం అని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. శ్రీశైల పుణ్యక్షేత్రంలో ఆదివారం రాత్రి జరిగిన శివరాత్రి వేడుకల్లో పాగాలంకరణకు ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరించారు. శివలీలలు, శివమహత్యం, శ్రీశైలక్షేత్ర వైశిష్టంపై వ్యాఖ్యానం నిర్వహించినట్లు తెలిపారు. వీరితోపాటు వ్యాఖ్యాతలుగా ప్రముఖ పండితులు మహంతయ్య, హయగ్రీవాచార్యులు వ్యవహరించినట్లు తెలిపారు. ఈ పాగా అలంకరణకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి చేనేత కార్మికులు తయారు చేసి శ్రీశైలం దేవస్థానంకు అందజేయడం జరుగుతుందని, చీరాల మండలం దేవాంగపురి పంచాయతీ హస్తినాపురం గ్రామానికి చెందిన చేనేత రంగానికి చెందిన దేవాంగ సామాజిక వర్గీయులు పృథివి వంశీయులు ఈ కార్యక్రమం ఆలయ శిఖరానికి నవనందులను కలుపుతూ కట్టతారని, ఈ ఏడాది మూడో తరానికి చెందిన పృదివి వెంకట సుబ్బారావు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పొన్నూరు వేంకట శ్రీనివాసులు శ్రీశైల పుణ్యక్షేత్రంలో వ్యాఖ్యాతగా వ్యవహరించటంపట్ల పలు సాహితీ, ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.



# గిరిజనులకు ఆధార్ కార్డు పై అవగాహన....





CHEJARLA- 16-02-2026) AADHAR CAMPAIGN

రాయల్ జర్నలిజం( ఒంగోలు) ఫిబ్రవరి 16 :

ప్రకాశం జిల్లా గిరిజన సంక్షేమ ఆఫీసర్ ఆదేశాల మేరకు ,ఒంగోలు రూరల్ మండలం పరిధిలో గల చేజెర్ల గ్రామం లో ఈ రోజు ,స్వర్ణ గ్రామపంచాయతి సెక్రటరీ శ్రీలక్ష్మి అనుమతితో ఆ గ్రామంలో ఆధార్ కార్డు లేని గిరిజను లను కలిసి వారికి ఆధార్ యొక్క ప్రాముఖ్యత గురించి వారికి తెలియ చేయడం జరిగినది .ఈ గ్రామంలో సుమారు 25 మందికి పైగా ఆధార్ లేని గిరిజను లను గుర్తించడం జరిగినది. వీరికి క్రొత్త ఆధార్ కార్డు నమోదు కొరకు ఎటువంటి దృవీకరణ పత్రాలు లేనందున సెక్రటరీ కి తెలియపరచగా, వారు వెంటనే స్పందించి ఈ విషయాన్నీ వారి పై అధికారుల సహాయ సహకారములతో వారికి కావలసిన దృవీకరణ పత్రాలు యిప్పించడానికి ఏర్పాటు చేయించడం జరిగింది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఏపీ ప్రజలకు శుభవార్త.. పూర్తిగా ఉచితం.. ఇకపై 48 గంటల్లోనే ఆ కార్డు చేతికి ఇస్తారు


అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమైన గమనిక.. ఉపాధి హామీ పథకానికి సంబంధించి కొత్త జాబ్ కార్డు ఇకపై వేగంగా జారీ చేస్తారు. కేంద్రం ఇటీవల ఉపాధి హామీ పథకానికి సంబంధించి మార్పులు చేసింది. వీ+బీ=జీ+రాం (మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం) పేరును VBGRAMG (వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ మిషన్)గా మార్చిన సంగతి తెలిసిందే. ఇక ఉపాధిహామీ పథకానికి సంబంధించి ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా కూలీల మస్టర్ (హాజరు) నమోదు చేస్తోంది. అలాగే ఒక్క కుటుంబానికి పని దినాలు 125 రోజులకు పెంచిన సంగతి తెలిసిందే. వేతనాలను కూడా త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఒకవేళ వేతనాల చెల్లింపులు ఆలస్యం అయితే పరిహారం అందిస్తారు.ఉపాధి హామీ పథకానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిధులు ఖర్చు చేస్తాయి. అయితే ఉపాధి హామీకి సంబంధించి జాబ్ కార్డు ఉంటుంది. అయితే ప్రజలకు కొత్త జాబ్‌కార్డు జారీ విధానాన్ని కేంద్రం మరింత సులభతంర చేసింది. దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోనే జాబ్ కార్డును జారీ చేయనున్నారు. ఒకవేళ ఎవరికైనా జాబ్ కార్డు కావాలవంటే ఆయా గ్రామాల్లో ఉండే ఫీల్డ్ అసిస్టెంట్‌ను సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు. జాబ్ కార్డు కోసం ఈకేవైసీ పూర్తి చేస్తే దరఖాస్తు ప్రక్రియ పూర్తవుతుంది. ఈ మేరకు దరఖాస్తుల్ని పరిశీలించిన తర్వాత అధికారులు నిర్దేశిత సమయంలో జాబ్ కార్డు జారీ చేస్తారు.జాబ్ కార్డులు ఉన్న ఉపాధి హామీ కూలీలకు సంబంధించిన ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేశారు. అలాగే ఉపాధి పనుల కోసం వచ్చిన కూలీలు కచ్చితంగా ఫేస్ రికగ్నేషన్ ద్వారా (ముఖ ఆధారిత) హాజరు వేయాల్సిందే. గతంలో ఉపాధి హామీ పనులకు సంబంధించి అవకతవకలు జరిగాయి. కొందరు ఒకటి రెండు చోట్ల పేర్లను నమోదు చేయించుకున్నారు. అలాగే ఒకరికి బదులు మరొకరు పనికి వెళ్లేవారు. అసలు పనికి రాకపోయినా సరే కొందరు మస్టర్లు వేశారు. ఇలా ఎన్నో లోటుపాట్లను గుర్తించిన తర్వాత కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.కేంద్రం ఆదేశాలతో ముఖ ఆధారిత హాజరును నమోదు చేస్తున్నారు.. ప్రస్తుతం ఈ విధానం అమల్లో ఉన్నా.. మార్పి తర్వాత పూర్తిగా అమల్లోకి తీసుకొస్తారని చెబుతున్నారు. అప్పుడు ఎలాంటి అవకతవకలకు అవకాశం ఉండదు అంటున్నారు. మొత్తం మీద ఉపాధి హామీ పథకంలో మార్పులతో పాటుగా జాబ్ కార్డుని వేగంగా జారీ చేస్తారు.. అదే సమయంలో హాజరు విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అలాగే రాష్ట్రంలో ఎవరికైనా జాబ్ కార్డులు కావాలంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు అధికారులు.

## రైతులకు గుడ్‌న్యూస్.. వడ్డీ లేకుండా రుణాలు..



అమరావతి : కేంద్రం సహకారంతో అమలవుతున్న పథకాలు చాలానే ఉన్నాయి.. అయితే రైతులకు అందించే పథకాలలో చాలా వరకు అవగాహన లేకుండా పోతోంది. వాటిలో ముఖ్యమైనది పశు కిసాన్ క్రెడిట్ కార్డు. రైతులు రుణాలు తీసుకునేందుకు ఈ కార్డు చాలా కీలకం. రూ.3లక్షల వరకు రుణాలను అందిస్తారు. అయితే రూ1.60 లక్షల వరకు 40 రోజుల్లో చెల్లిస్తే వడ్డీ కూడా ఉండదు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సహకారంతో రాష్ట్రంలో పథకాలను అమలు చేస్తోంది. కొన్ని పథకాల గురించి ప్రజలక అవగాహన లేకపోవడం వల్ల ఉపయోగించుకోలేకపోతున్నారు. రాష్ట్రంలో పాడి రైతుల కోసం.. పశువుల పెంపకంతో పాటుగా దాణా కొనుగోలు, అలాగే ఇతర ఖర్చుల కోసం అతి తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు కిసాన్ క్రెడిట్ కార్డుల పథకాన్ని అమలు చస్తున్నారు. ఈ పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పాడి రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలను అందిస్తారు. ఈ నిధుల్ని పాడి రైతులు ఖర్చుల కోసం ఉపయోగించుకోవచ్చు.ఈ పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పాడి రైతులకు రూ.3 లక్షల వరకు రుణాలు ఇస్తారు. అయితే రూ.1.60 లక్షల వరకు ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకు నుంచి రుణం తీసుకుని 40 రోజుల్లో కనుక చెల్లిస్తే వడ్డీ కూడా ఉండదు. ఆ తర్వాత 7శాతం వడ్డీ కట్టాల్సి ఉంటుంది. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాన్ని తిరిగి ఏడాదిలోగా చెల్లిస్తే.. ఆర్బీఐ, నాబార్డ్ 3శాతం వడ్డీ మినహాయిస్తారు. ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా ఆన్‌లైన్ చెల్లింపులు చేసే సదుపాయం కూడా అందుబాటులో ఉంది. అర్హులైన రైతులు ఈ పశు కిసాన్ క్రెడిట్ కార్డుల్ని తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.రైతులు ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం పశు సంవర్ధకశాఖకు సంబంధించిన సహాయకుల్ని కలిస్తే మరిన్ని వివరాలు చెబుతున్నారు. అర్హులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డుతో పాటుగా పాస్‌బుక్ కూడా అందిస్తారు. రైతులు ఈ కిసాన్ క్రెడిట్ కార్డులకు సంబంధించిన కేవైసీ కోసం ఆధార్, పాన్, ఓటరు గుర్తింపు కార్డులతో పాటుగా.. భూమికి సంబంధించి డాక్యుమెంట్లు, పశువులకు సంబంధించి ఆరోగ్య హెల్త్ రికార్డ్, పాస్‌పోర్టు సైజు ఫోటోలు సమర్పించాలి. ఇప్పటికే చాలామంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఇదంతా నిరంతర ప్రక్రియలా కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పాడి రైతులు పశు కిసాన్ క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని పశు సంవర్ధకశాఖ అధికారులు సూచిస్తున్నారు.

## చెన్నై పద్మని గొప్ప మనసు.. రాష్ట్రపతి దగ్గరకు తీసుకెళ్తా: టీడీపీ ఎంపీ



విజయనగరం: ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు చెన్నైకు చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పద్మను రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము దగ్గరకు తీసుకెళ్తానన్నారు. పద్మకు జాతీయ స్థాయి గుర్తింపు ఇవ్వాలంటూ ఆయన రాష్ట్రపతికి లేఖ రాశారు. అంతేకాదు ఇటీవల పద్మతో వీడియో కాల్ ద్వారా మాట్లాడారు.. ఆమె నిజాయితీని అభినందించారు. ఆమెకు ఇటీవల ఓ బంగారం ఉన్న బ్యాగ్ దొరికింది.. ఆమె ఆ బ్యాగ్‌ను జాగ్రత్తగా యజమానికి అందేలా చూశారు.చెన్నైకు చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పద్మను రాష్ట్రపతి దగ్గరకు తీసుకెళతానన్నారు టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు . తమిళనాడు రాజధాని చెన్నైలో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న పద్మకు గత నెలలో రూ.45 లక్షల విలువ చేసే బంగారం ఉన్న బ్యాగు దొరికింది. ఆమె బంగారాన్ని చూసి షాకయ్యారు.. వెంటనే నిజాయితీగా ఆ బ్యాగును తీసుకెళ్లి పోలీసులకు అప్పగించింది.. ఆ తర్వాత యజమానికి అప్పగించారు. పద్మ నిజాయితీని అందరూ మెచ్చుకున్నారు. పద్మను సీఎం స్టాలిన్, చెన్నై మేయర్, నటుడు రజినీకాంత్ ఘనంగా సత్కరించిన సంగతి తెలిసిందే.తాజాగా ఈ ఘటనపై విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు స్పందించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు లేఖ రాశారు. పద్మకు జాతీయస్థాయిలో గుర్తింపు ఇవ్వాలని రాష్ట్రపతిని కోరారు. ఆమె నిజాయితీకి కేంద్రం ఏదైనా ప్రత్యేక అవార్డుకు సిఫార్స్ చేయాలని కోరారు. అంతేకాదు తాను పద్మను త్వరలోనే రాష్ట్రపతి దగ్గరకు తీసుకెళతానని కూడా చెప్పారు. అంతేకాదు అప్పలనాయుడు ఇటీవల పద్మతో స్వయంగా వీడియో కాల్‌లో మాట్లాడారు. 'చెత్తలో దొరికిన సుమారు 20 సవర్ల బంగారం, కిలో వెండి నగలను క్షణం ఆలస్యం చేయకుండా పోలీసులకు అప్పగించిన శుభ్రత కార్మికుడు శ్రీ దురై గారి నిజాయితీ నిజంగా అభినందనీయం. సమాజంలో ఇంకా విలువలు, నీతి జీవిస్తున్నాయనే గొప్ప సందేశాన్ని ఆయన ఇచ్చారు. ఈ ప్రేరణాత్మక ఘటనపై వెంటనే గౌరవ ప్రధానమంత్రి గారికి లేఖ రాసి, శ్రీ దురై గారి నిజాయితీకి తగిన గుర్తింపు ఇవ్వాలని, అవసరమైతే వైద్య సహాయం మరియు ఆర్థిక పరమైన మద్దతు అందించాలని వినతిపత్రం పంపించాను. నిజాయితీగా పనిచేసే ప్రతి సాధారణ పౌరుడి వెనుక ప్రభుత్వం నిలబడాలి అనే నా నమ్మకం. శ్రీ దురై గారి వంటి వ్యక్తులు మన దేశ గర్వకారణం' అంటూ వీడియోను పోస్ట్ చేశారు.'కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే విజన్ డాక్యుమెంట్. రైతులకు అండగా వ్యవసాయం, సాగునీటి రంగాలకు పెద్దపీట వేసిందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించింది. విద్య, వైద్యం, మౌలిక వసతులు, ఉపాధి రంగాల్లో స్పష్టమైన ప్రణాళికలతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే బడ్జెట్ ఇదే' అని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రశంసించారు.

## ఏపీలోనే తొలిసారి.. ఇక ఆ ట్రీట్మెంట్‌లు పూర్తిగా ఉచితం.. రూ.వేలల్లో ఖర్చు చేయక్కర్లేదు




అమరావతి :విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆస్పత్రిలో పెయిన్ క్లినిక్ ప్రారంభమైన సంగతి తెలిసిందే. దీర్ఘకాలిక, క్యాన్సర్ సంబంధిత నొప్పులతో బాధపడుతున్న రోగులకు ఇది ఎంతో ఉపయోగకరం. అయితే ఈ పెయిన్ క్లినిక్ సేవలు ఈ నెల 25 నుంచి అందబాటులోకి రానున్నాయి. ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగానే ఈ సేవలు అందిస్తారు. అదే ప్రైవేట్ ఆస్పత్రుల్లో అయితే వేలకు వేలు ఖర్చు చేయాలి.ఆంధ్రప్రదేశ్‌లో తొలి పెయిన్ క్లినిక్ విశాఖపట్నంలో అందుబాటులోకి వచ్చింది. విశాఖపట్న కేజీహెచ్‌లో ఏర్పాటు చేసిన ఈ క్లినిక్‌లో ఈ నెల 25 నుంచి రోగులకు అందుబాటులోకి వస్తోంది. వాస్తవానికి ఈ నెల 1న పెయిన్ క్లినిక్ మంత్రి సత్యకుమార్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే పూర్తిస్థాయిలో సేవలు మాత్రం 25 నుంచి అందుబాటులో ఉంటాయి. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ పెయిన్ క్లినిక్‌లో దీర్ఘకాలికి వ్యాధులు, వృద్ధాప్యం కారణంగా వచ్చే నొప్పులు, క్యాన్సర్ల కారణంగా వచ్చే నొప్పులతో బాధపడేవారికి రిలీఫ్ దక్కనుంది.విశాఖపట్నం కేజీహెచ్‌లో ఏర్పాటు చేసిన ఈ పెయిన్ క్లినిక్‌ను ఆంధ్ర మెడికల్ కాలేజీలో చదివి విదేశాల్లో ఉంటున్న ఇద్దరు పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయంతో ఏర్పాటు చేశారు. కేజీహెచ్ ఎమెర్జెన్సీ వార్డులోని పై అంతస్తులో సీపీఎం-పెయిన్ క్లినిక్ (సెంటర్ ఫర్ పెయిన్ మేనేజ్‌మెంట్)ను ఏర్పాటు చేశారు. అత్యాధునిక పరికరాల (రేడియో ఫ్రీక్వెన్సీ ఎబిలేషన్, సీఆర్మ్, అల్ట్రాసౌండ్)తో రోగులకు వైద్యం అందిస్తారు.. ఈ సేవలు పూర్తిగా ఉచితం.. ఆపరేషన్ థియేటర్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక్కడ ట్రీట్మెంట్ ఒకసారి చేస్తే ఏడాది నుంచి ఏడాదిన్నర పాటూ ఎలాంటి ఇబ్బంది ఉండదని డాక్టర్లు చెబుతున్నారు. ఇక్కడ నరాల్లో ఎక్కడ నొప్పి ఉందో గుర్తించి వైద్యం అందిస్తారు.ఇక్కడ పెయిన్ క్లినిక్‌లో నొప్పుల నివారణ కోసం ఆయా పద్ధతుల్లో (పెయిన్ థెరపి, ఇంటర్వెన్షనల్, ఫార్మకోలాజికల్, ఫిజికల్, సైకలాజికల్ థెరపి) ట్రీట్మెంట్ అందిస్తారు. ఈ క్లినిక్ ద్వారా ఓపీ సేవలు అందుబాటులో ఉంటాయి.. 24 గంటలు సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారు. కేజీహెచ్ ఎనస్తీషియా డిపార్ట్‌మెంట్ హెడ్ ఆధ్వర్యంలో ఈ క్లినిక్ నిర్వహిస్తారు.. ఇకపై పెయిన్ క్లినిక్ కోసం ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదు.. విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో అందుబాటులోకి వచ్చింది. ఈ సేవలు అందించాలంటే ప్రైవేట్ ఆస్పత్రుల్లో వేలాది రూపాయలు ఛార్జ్ చేస్తారు.. కానీ ఇక్కడ మాత్రం ఉచితంగానే ఈ సేవలు అందిస్తారు. అవసరమైన వారు ఈ సేవల్ని పొందాలని విశాఖపట్నం కేజీహెచ్ అధికారులు సూచిస్తున్నారు.

## కొత్త ఉద్యోగంలో చేరిన జేడీ లక్ష్మీనారాయణ.. మేఘా అనుబంధ సంస్థలో వైస్ ప్రెసిడెంట్‌గా నియామకం




అమరావతి :సీబీఐలో జేడీగా పని చేసిన వీవీ లక్ష్మీనారాయణ.. కొత్త జాబ్‌లో చేరారు. మేఘా ఇంజినీరింగ్ కంపెనీ అనుబంధ సంస్థ అయిన ఈవీ ట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ విషయాన్ని ఆ సంస్థే స్వయంగా వెల్లడించింది. మెకానికల్ ఇంజినీరింగ్‌లో బీటెక్, తర్వాత ఎంటెక్ చదివిన లక్ష్మీనారాయణ.. ఐపీఎస్ అధికారిగా బాధ్యతలు చేపట్టడానికి ముందు అశోక లేల్యాండ్‌లో పనిచేశారు. ఇప్పుడు మళ్లీ ఈవీ ట్రాన్స్‌లో చేరారు.వాసగిరి వెంకట లక్ష్మీనారాయణ.. ఈ పేరు చెప్పగానే చాలా మందికి ఆయనెవరో గుర్తు రాకపోవచ్చు. కానీ జేడీ లక్ష్మీనారాయణ అంటే చాలు ఠక్కున గుర్తుపడతారు. సీబీఐ అధికారిగా జగన్ అక్రమాస్తుల కేసు సహా అనేక హై ప్రొఫైల్ కేసులను దర్యాప్తు చేయడంతో ఆయన పేరు అప్పట్లో మార్మోగింది. మహారాష్ట్ర కేడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అయిన వీవీ లక్ష్మీనారాయణ .. ముంబైలో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ జనరల్‌గా పదవీ విరమణ పొందారు. అనంతరం రాజకీయాల్లోకి వచ్చిన ఆయన జనసేన తరఫున విశాఖపట్నం ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2023లో జై భారత్ నేషనల్ పార్టీ పేరిట సొంత పార్టీ పెట్టారు. అంతకు ముందు తూర్పుగోదావరి జిల్లా ధర్మవరంలో ఆయన పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం కూడా చేశారు. ఆయన కుమారుడు కూడా ఆలిండియా సర్వీసులో పని చేస్తున్నారు.జేడీ లక్ష్మీనారాయణ తాజాగా ఓ ఉన్నత ఉద్యోగంలో చేరారు. ఈవీట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఆపరేషన్స్ విభాగంలో వైస్ ప్రెసిడెంట్‌గా ఆయన చేరారు. ఈవీ ట్రాన్స్ అనేది మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ ( మెయిల్)కు అనుబంధ సంస్థ. ఐపీఎస్ అధికారిగా దాదాపు మూడు దశాబ్దాలపాటు సుదీర్ఘ సేవలు అందించిన జేడీ లక్ష్మీనారాయణను ఈవీట్రాన్స్ వైస్ ప్రెసిడెంట్‌గా తీసుకోవడానికి కారణం ఉంది.జేడీ లక్ష్మీనారాయణ ఎన్ఐటీ వరంగల్ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్‌లో బీటెక్ చదివారు. అనంతరం ఐఐటీ మద్రాస్ నుంచి ఎంటెక్ పూర్తి చేశారు. తర్వాత అశోక్ లేల్యాండ్ ఆర్ అండ్ డీ విభాగంలో కెరీర్ మొదలుపెట్టారు. ఆ సమయంలో కమర్షియల్ వెహికల్ సిస్టమ్, మాన్యుఫ్యాక్చరింగ్ ఎన్విరాన్మెంట్స్ మీద ఆయన అనుభవం సంపాదించారు.ఈవీట్రాన్స్ సంస్థ ఎలక్ట్రిక్ బస్సుల తయారీని వేగవంతం చేస్తోంది. ఈ క్రమంలో లక్ష్మీనారాయణ అనుభవం, కార్య దక్షత తమకు ఉపకరిస్తాయని ఆ సంస్థ భావిస్తోంది. లక్ష్మీనారాయణ నియామకం విషయాన్ని ఈవీట్రాన్స్ సంస్థ లింక్డ్‌ఇన్ ద్వారా స్వయంగా వెల్లడించింది. 2006-13 మధ్య డిప్యూటేషన్ మీద సీబీఐకి వెళ్లిన లక్ష్మీనారాయణ.. జాయింట్ డైరెక్టర్ స్థాయికి ఎదిగారని.. ఈ సమయంలో ఆయన అనేక హైప్రొఫైల్ కేసులను దర్యాప్తు చేశారని కూడా ఈవీట్రాన్స్ గుర్తు చేసింది.తెలంగాణ ఆర్టీసీలో నడుస్తోన్న ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సులను ఈ సంస్థే తయారు చేసింది. ఒక్క తెలంగాణ ఆర్టీసీనే కాకుండా.. ముంబై, పుణే, గోవా తదితర ప్రాంతాల్లో ఈ సంస్థ తయారు చేసిన ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు తీస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఈవీట్రాన్స్.. దేశంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ బస్ ఆపరేటర్‌గా అవతరించింది.ఇదిలా ఉండగా.. లక్ష్మీనారాయణ భార్య ఇటీవల ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లో రూ.2.58 కోట్లు మోసపోయిన సంగతి తెలిసిందే. ట్రేడింగ్ నిపుణులమని పరిచయం చేసుకొని.. భారీ లాభాలు ఆశచూపిన స్కామర్లు ఊర్మిళను మోసం చేశారు. దీంతో లక్ష్మీనారాయణ దంపతులు జనవరి నెలలో సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు.

## విజయవాడ దుర్గగుడికి వెళ్లే భక్తులకు శుభవార్త.. మొబైల్‌తో స్కాన్ చేస్తే చాలు.. డబ్బులు లేకపోయినా పర్లేదు



విజయవాడ: దుర్గ గుడిలో మరో కొత్త సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఇకపై భక్తులు క్యూ లైన్లలో నిలబడకుండా.. ఈజీగా మెషిన్ ద్వారా దర్శన టికెట్లు, సేవల టికెట్లు పొందొచ్చు. దీని కోసం ఆలయంలో కొత్తగా కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేశారు. చేతిలో డబ్బులు లేకపోయినా డిజిటల్ చెల్లింపులు చేసి ఈజీగా టికెట్లు పొందొచ్చు.. కియోస్క్‌లకు సంబంధించిన పూర్తి వివరాల ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ దేవాలయాల్లో భక్తుల కోసం కియోస్క్ మెషిన్లను ఏర్పాటు చేస్తోంది. మొత్తం 100 కియోస్క్‌లను కరూర్ వైశ్యా బ్యాంకు సహకారంతో ఆలయాల్లో అందుబాటులోకి తెస్తున్నారు. భక్తులు సులభంగా దర్శనం, సేవల టికెట్లు, లడ్డూల వంటి సేవల్ని పొందొచ్చు. క్యూలైన్లలో నిలబడే పని లేకుండా డిజిటల్ చెల్లింపులు చేసి టికెట్లు తీసుకోవచ్చారు. తాజాగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సన్నిధిలో కియోస్క్ మెషిన్లు అందుబాటులోకి తీసుకొచ్చారు.ఇంద్రకీలాద్రిపై ప్రయోగాత్మకంగా టెంపుల్ కియోస్క్ మెషిన్లు ప్రారంభమయ్యాయి. ఈ మెషిన్ల ద్వారా దర్శనం, ప్రసాదం, సేవల టికెట్లను భక్తులు నేరుగా తీసుకునే విధానాన్ని ప్రారంభించారు. కరూర్ వైశ్యా బ్యాంక్ అధికారులు ఏర్పాటు చేసిన మెషిన్లు.. కనకదుర్గానగర్, లిఫ్టులు, ఘాట్ రోడ్డు మార్గంలో సమాచారం కేంద్రం దగ్గర ఏర్పాటు చేశారు. దుర్గమ్మ ఆలయ ఈవో శీనా నాయక్ వీటి పని తీరును అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ మెషిన్ ద్వారా మొబైల్‌లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన తర్వాత ఎన్ని దర్శనం టికెట్లు కావాలో ఎంటర్ చేస్తే దానికి సంబంధించిన మొత్తం భక్తుడి బ్యాంక్ అకౌంట్ నుంచి కట్ అయిన వెంటనే టికెట్ బయటకు వస్తుందది. దీన్ని తీసుకుని భక్తుడు అమ్మవారిని దర్శనం చేసుకోవచ్చని ఈవో తెలిపారు. భక్తులు క్యూ లైన్లలో నిలబడకుండా కియోస్క్ మెషిన్ ద్వారా వేగంగా టికెట్లు పొందొచ్చు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై మొత్తం నాలుగు మెషిన్లను ఏర్పాటు చేశారు. భక్తులు సులభంగా టికెట్లను పొందొచ్చు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ మెషిన్లు ఏర్పాటు చేశారు.తిరుమలలో ఇప్పటికే కియోస్క్ మెషిన్లు అందబాటులోకి తీసుకొచ్చారు. కొండపై భక్తులు, దాతల నుంచి విరాళాల సేకరణ కోసం టీటీడీ ఈ మెషిన్లను ఉపయోగిస్తోంది. అంతేకాదు లడ్డూ కౌంటర్లలో కూడా ఈ కియోస్క్‌లను ఏర్పాటు చేశారు. ఈ మెషిన్లు ఏర్పాటు చేసిన తర్వాత భక్తులు క్యూ లైన్లలో నిలబడే బాధ తప్పింది.. త్వరగా టోకెన్లు తీసుకొని వెళ్లేలా ఈ కియోస్క్‌లు ఉపయోగపడుతున్నాయి. మొత్తం మీద ఏపీ ప్రభుత్వ రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన ఆలయాల్లో ఈ కియోస్క్ మెషిన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. భక్తులు ఈజీగా టికెట్లు పొందేలా ప్లాన్ చేశారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఒకే ఊరికి రెండు పేర్లు.. అప్పుడలా, ఇప్పుడిలా.. విజయవాడకు దగ్గరలోనే!




అమరావతి :ఆ ఊరికి రెండు పేర్లు ఉన్నాయి. శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఓ వాల్‌పై రెండు ఊరి పేర్లు ఉంటాయి. కృష్ణా జిల్లాలో బాపులపాడున్ను హనుమాన్ జంక్షన్‌గా ప్రాచుర్యంలోకి వచ్చింది. ప్రస్తుతం ఏర్పాటు చేసిన బోర్డులో బాపులపాడు గ్రామ పంచాయతీ.. హనుమాన్ జంక్షన్ అని రాసి ఉంది. స్వాగతం సుస్వాగతం అంటూ ఈ గోడపై రెండు పేర్లు రాసి అక్కడ ఏర్పాటు చేశారు అధికారులు.ఒకే ఊరికి రెండు పేర్లు ఉన్నాయని మీకు తెలుసా?.. అవును మీరు వింటున్నది నిజమే.. ఒకే గ్రామానికి రెండు పేర్లు ఉన్నాయి. గతంలో ఒక పేరు ఉంది.. కొన్ని మార్పులు, చేర్పుల తర్వాత మరో పేరు వాడుకలోకి వచ్చింది. కృష్ణా జిల్లాలో బాపులపాడు ఉంది.. ఎన్నో ఏళ్లుగా హనుమాన్‌జంక్షన్‌గా ప్రాచుర్యంలోకి వచ్చింది. అక్కడ నాలుగు రోడ్ల కూడలి, అభయాంజనేయస్వామి కొలువుదీరడంతో ఆ ఊరి పేరును హనుమాన్‌జంక్షన్‌గా మారింది. ఈ ప్రాంతం మండల కేంద్రంగా ఉండటంతో ప్రభుత్వ రికార్డులు, అధికారిక వ్యవహారాల్లో మాత్రం బాపులపాడుతోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.అయితే ఆర్టీసీ బస్టాండ్, బ్యాంకులు, పోస్టాఫీస్‌లు మాత్రం హనుమాన్‌జంక్షన్ పేరుతో ఉన్నాయి. ఈ మండల కేంద్రం శివారులో స్వాగతం చెబుతూ ఏర్పాటు చేసిన వాల్‌పై రెండు పేర్లతో ఏర్పాటు చేశారు. మొత్తం రెండు పేర్లతో బాపులపాడు చెలామణిలో ఉన్నాయి. అయితే హనుమాన్‌జంక్షన్ అంటే అందరికి తెలుసు.. నాలుగు రోడ్ల కూడలి కావడంతో ఈ జంక్షన్‌గా పిలుస్తున్నారు. మూడు మేజరు గ్రామ పంచాయతీలు కలిపి ఎక్కువమందికి తెలియదు. కృష్ణా, ఏలూరు జిల్లాల సరిహద్దులో హనుమాన్ జంక్షన్ ఉంది.ఏపీ రాజధాని అమరావతి ప్రాంతంలో.. తాడేపల్లి దగ్గర కనకదుర్గమ్మ వారధిపై పెద్ద ప్రమాదం తప్పిపోయింది. ఓ భారీ కంటెయినర్ లారీ విజయవాడ నుంచి గుంటూరు వైపు వెళ్తోంది. ఇంతలో లారీకి సంబంధించిన డీజిల్ ట్యాంకు బోల్టులు విరిగి ఒక్కసారిగా ఊడిపోయింది.. వెంటనే కంటెయినర్ లారీ నిలిచిపోయింది. అయితే ఈ ఘటన జరిగిన సమయంలో ఎలాంటి వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటన తర్వాత ఆదివారం మధ్యాహ్నం గంటపాటు ట్రాఫిక్ ఆగిపోయింది. అయితే విజయవాడ వైపు శివరాత్రి కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంది. ఈ క్రమంలో ఈ ఘటనతో దాదాపు 3 కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.. జనాలు ఇబ్బందిపడ్డారు. వెంటనే తాడేపల్లి, విజయవాడ పోలీసులు రంగంలోకి దిగారు.. క్రేన్ సాయంతో ఘటనా స్థలం నుంచి కంటెయినర్ లారీని బయటకు తీసుకువచ్చారు. వాహనాల ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు పోలీసులు. అయితే ఆ సమయంలోనే మరో కారు వారధిపై వెళ్లే మార్గంలో ఆగిపోయింది.:

# కార్పొరేట్ హంగులతో ఈ మూడు నగరాల్లో ఫుడ్ స్ట్రీట్ల ఏర్పాటు..




అమరావతి :తెలంగాణలోని హన్మకొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్ నగరాల ప్రజలకు గుడ్ న్యూస్. సాయంత్రం కుటుంబంతో కలిసి స్ట్రీడ్ ఫుడ్‌ను ఎంజాయ్ చేసేలా ఈ మూడు నగరాల్లో త్వరలోనే హెల్తీ అండ్ హైజినిక్ ఫుడ్ స్ట్రీట్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే దీని కోసం స్థలాల అన్వేషణ పూర్తి కాగా.. త్వరలోనే మిగతా ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ ఫుడ్ స్ట్రీట్లలో స్టాల్స్ ఏర్పాటు చేయాలని భావించే వారు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.చాలా మందికి స్ట్రీట్ ఫుడ్ అంటే ఇష్టం. సాయంత్రం అయితే చాలు బజ్జీలు, పునుగులు, పానీపూరీ.. ఇలా ఏదో ఒకటి లాగించకపోతే మనసు ఊరుకోదు. అయితే వాటిని తయారు చేయడానికి ఎలాంటి పదార్థాలు వాడుతున్నారు? వాటిని విక్రయించే ప్రదేశాల్లో పరిసరాలు శుభ్రంగా ఉంటాయో లేవో అనే భయం చాలా మందికి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ప్రజలకు హైజనిక్ స్ట్రీట్ ఫుడ్ అందేలా చూడటం కోసం కేంద్రం ప్రభుత్వం కీలక ప్రయత్నం చేస్తోంది. దేశవ్యాప్తంగా 100 హెల్తీ అండ్ హైజినిక్ ఫుడ్ స్ట్రీట్లను ఏర్పాటు చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటికే 86 సెంటర్లకు అనుమతులు ఇచ్చింది. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ఒక్కో సెంటర్ కోసం కోటి రూపాయలు చొప్పున నిధులు మంజూరు చేస్తోంది.ఈ క్రమంలోనే తెలంగాణలోని హనుమకొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్ నగరాల్లో హెల్తీ అండ్ హైజినిక్ ఫుడ్ స్ట్రీట్లను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఈ నగరాల్లో ఫుడ్ స్ట్రీట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను సైతం గుర్తించారు. సామాన్య ప్రజలు ఆహారం క్వాలిటీ గురించి, అందులో వాడిన పదార్థాల గురించి ఎలాంటి భయం లేకుండా.. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫుడ్‌ను ఎంజాయ్ చేసేలా ఫుడ్ స్ట్రీట్స్ ఉంటాయి. దుమ్ము ధూళితో ఇబ్బంది లేకుండా చూడటం కోసం, సులభంగా శుభ్రం చేసేందుకు వీలుగా ఫుడ్ స్ట్రీట్స్ ప్రాంగణం మొత్తం టైల్స్ వేస్తారు. రాత్రి టైంలో ఆకర్షణీయమైన లైటింగ్‌ను సైతం ఏర్పాటు చేయనున్నారు.ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్ ఉన్న వారికి మాత్రమే ఫుడ్ స్ట్రీట్స్‌లో స్టాల్స్ కేటాయిస్తారు. ఖీూూ× నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూస్తారు. ఆహార పదార్థాలను ఎలా జాగ్రత్తపర్చాలి, పరిశుభ్రంగా ఎలా ఉండాలనే విషయమై వెండర్లకు ట్రైనింగ్ కూడా ఇవ్వనున్నారు. ఈ స్టాల్స్‌లో వంట చేసే వారు, ఆహారాన్ని అందించేవారు తప్పనిసరిగా చేతులకు గ్లోవ్స్ పెట్టుకోవాలి. వెంట్రుకలు ఆహారంలో పడకుండా తలకు ఆప్రాన్ పెట్టుకోవాలి. గోర్లు పెంచుకోవడం, వేళ్లకు ఉంగరాలు పెట్టుకోవడం కుదరదు. పొగాకు నమలడం, సిగరెట్లు, బీడీలు కాల్చడం నిషేధం. ఆహార పదార్థాల తయారీకి వాడే ముడిసరుకులతోపాటు, ఫుడ్ ఐటెమ్స్ క్వాలిటీని ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తారు.అంతే కాదు ఈ ఫుడ్ స్ట్రీట్స్‌లో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి కస్టమర్లు తాగడానికి శుద్ధ జలాన్ని అందిస్తారు. చేతులు శుభ్రం చేసుకోవడానికి ప్రత్యేకంగా వాష్ ఏరియాలు ఉంటాయి. ఫ్యామిలీతో సరదాగా టైం గడుపుతూ, ఫుడ్‌ను ఎంజాయ్ చేయడం కోసం బెంచీలను ఏర్పాటు చేస్తారు.


# ఏపీలో ఆ వాహనాలు ఉన్నవారికి గుడ్‌న్యూస్.. రూ.4వేలు కట్టక్కర్లేదు, రూ.2,500 కడితే చాలు




అమరావతి :ఏపీ ప్రభుత్వం ప్రైవేటు బస్సులకు పన్ను ఊరట కల్పించాలని భావిస్తోంది. ప్రస్తుతం త్రైమాసికానికి సీటుకు రూ.4 వేలు ఉండగా దానిని.. రూ.2,500కు తగ్గించే ఆలోచన చేస్తోంది. ఇలా చేస్తే వందల ట్రావెల్స్ బస్సులు మళ్లీ ఏపీకి వస్తాయని అంచనా వేస్తున్నారు.. ఆదాయం కూడా పెరుగుతుంది అంటున్నారు. త్వరలోనే ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలతో ప్రభుత్వం సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులకు సంబంధించి కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. బస్సుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఆదాయం వచ్చేలా ప్లాన్ చేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో నడిచే ట్రావెల్స్ బస్సుల్లో ఎక్కువశాతం నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. ఏపీకి చెందిన ట్రావెల్స్ యాజమానులు ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు. అక్కడ రిజిస్ట్రేషన్ ఛార్జీలు, ఇతర ట్యాక్స్‌లు తక్కువని చెబుతున్నారు. ఏపీలో సీటుకు, మూడు నెలలకు రూ.4వేలు ఎక్కువగా ఉందనేది వారి వాదన. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా.. ఏపీలోనే ట్యాక్సులు తగ్గించి రిజిస్ట్రేషన్లు చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ట్యాక్స్ తగ్గిస్తే రాబడి కొంత తగ్గుతుంది. కానీ ఇతర రాష్ట్రాల్లో కాకుండా ఏపీలోనే రిజిస్ట్రేషన్లు జరుగుతాయి.. బస్సుల సంఖ్య పెరుగుతుంది.. దాని ద్వారా ఆదాయం కూడా పెరుగుతుందని భావిస్తున్నారు.2021కు ముందు ట్రావెల్స్ బస్సులు ఏ రాష్ట్రంలో నడపాలో, ఆ రాష్ట్రంలో రవాణాశాఖకకు ట్యాక్స్ కట్టేవారు. కానీ 2021లో కేంద్రం వన్ నేషన్, వన్ పర్మిట్ విధానాన్ని తీసుకురావడంతో సీన్ మొత్తం మారిపోయింది. మూడు నెలలకు ఒకసారి రూ.90వేలు.. లేదంటే ఏడాదికి రూ.3 లక్షలు చెల్లిస్తే చాలు.. దేశంలో ఎక్కడికైనా బస్సులు నడిపేందుకు ఆలిండియా టూరిస్ట్ పర్మిట్ (ఏఐటీపీ) ఇస్తున్నారు. అయితే ఆ బస్సు ఎక్కడ రిజిస్ట్రేషన్ అయ్యిందో ఆ రాష్ట్రంలో హోమ్ ట్యాక్స్ కూడా కట్టాల్సి ఉంటుంది. ఏపీలో హోమ్ ట్యాక్స్ సీటుకు, మూడు నెలలకు కలిపి రూ.4వేలు ఉంది. ఉదాహరణకు బస్సులో 40 సీట్లు ఉంటే.. మూడునెలలకు రూ.1.6 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అదే ఏడాదికి అయితే రూ.6.40 లక్షలు అవుతుంది.అదే నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్‌లో అయితే హోమ్ ట్యాక్స్ తగ్గుతుంది. అరుణాచల్ ప్రదేశ్‌లో ఏడాదికి రూ.40వేలు ఉంటే, నాగాలాండ్‌లో రూ.56వేలు, ఒడిశాలో ఏడాదికి సీటుకు రూ.3,800 ఉంది. అంటే అక్కడ బస్సులో 40 సీట్లు ఉంటే కనుక రూ.1.52 లక్షలు ఉంది. ఆ రాష్ట్రాల్లో పన్నులు తక్కువగా ఉండటంతో ప్రైవేట్ బస్సుల యజమానులు అక్కడ రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. ఆ బస్సుల్ని ఏపీలోని ప్రధాన నగరాల నుంచి హైదరాబాద్, చెన్నై, బెంగళూరుకు నడుపుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రభావంతో ఏపీలో బస్సుల రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గింది. గతంలో వెయ్యి బస్సుల వరకు రిజిస్ట్రేషన్ అయ్యేవి.. ఇప్పుడు 280కి తగ్గిపోయాయి.ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది.. సీటుకు రూ.4వేలు బదులు.. రూ.1500 తగ్గించి రూ.2,500 చేయాలని భావిస్తోంది. అయితే ట్రావెల్స్ బస్సుల యజమానులు ఏపీలో హోమ్ ట్యాక్స్ తగ్గించాలని కోరుతున్నారు. అప్పుడు అన్నిబస్సుల్ని ఏపీలోనే రీ రిజిస్ట్రేషన్ చేసుకుంటామంటున్నారు. అందుకే ఏపీ ప్రభుత్వం ఈ అంశంపై ఫోకస్ పెట్టింది.. ట్యాక్స్ తగ్గింపుపై కొన్ని ప్రతిపాదనలు రూపొందించింది. బస్సుల్లో సీటుకు, మూడు నెలలకు రూ.1500 తగ్గిస్తే ఒక్కో బస్సుపై రూ..2.40 లక్షల వరకు పన్ను భారం యజమానులకు తగ్గుతుంది.ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ అయిన బస్సుల్లో సుమారు 500 వరకు ఏపీలో హోమ ట్యాక్స్ చెల్లించి రీ రిజిస్ట్రేషన్ చేయించుకోనున్నారు. ఈ నిర్ణయంతో ఏటా రాబడి రూ.26 కోట్లకు చేరుతుందని అంచనాలు ఉన్నాయి. ఏపీలో మాత్రమే తిరిగి బస్సులకు ఫీజులు వేరేగా ఉన్నాయి.. వీటిని ఒకే ఫీజుగా మార్చాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అంటే ఈ బస్సుల్లో వేటికైనా సీటుకు, త్రైమాసికానికి రూ.1,500 చెల్లించేలా ప్లాన్ చేస్తున్నారు.. త్వరలోనే దీనిపై ఓ నిర్ణయం తీసుకోనున్నారు.


# హైదరాబాద్ వెళ్లేవారికి ఊరట.. నేషనల్ హైవే 65పై ఏకంగా 5 ఫ్లైఓవర్లు?.. ట్రాఫిక్ ఫ్రీ జర్నీ

అమరావతి : హైదరాబాద్ నుంచి విజయవాడ వరకు నేషనల్ హైవే 65ను ఆరు లైన్లుగా విస్తరిస్తున్న సంగతి తెలిసిందే. అయితే విజయవాడ సమీపంలో ఐదు ఫ్లై ఓవర్లను ప్రతిపాదిస్తున్నారు. ఈ మేరకు విజయవాడలో జరిగే స్టేక్ హోల్డర్ల సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఆ తర్వాత కేంద్రానికి ప్రతిపాదనల్ని పంపిస్తారు. ఆ తర్వాత ఈ ఫ్లై ఓవర్లపై క్లారిటీ వస్తుంది అంటున్నారు అధికారులు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేషనల్ హైవే ప్రాజెక్టుల పనులు వేగవంతం చేసింది. ఈ క్రమంలో హైదరాబాద్ టు విజయవాడ నేషనల్ హైవే 65ను ఆరు వరుసలుగా విస్తరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు విజయవాడకు సమీపంలో ఐదు ఫ్లైఓవర్లను ప్రతిపాదిస్తున్నారు ఎన్‌హెచ్‌ఏఐ(జాతీయ రహదారుల సంస్థ) అధికారులు. ప్రజా ప్రతినిధుల నుంచి కూడా ప్రతిపాదనలు రావడంతో అధికారులు అవసరానికి తగిన విధంగా ఫ్లై ఓవర్లను ప్లాన్ చేస్తున్నారు. స్టేక్ హోల్డర్ల సమావేశంలో ఈ ఫ్లైఓవర్ల ప్రతిపాదనలపై చర్చించి ఏపీ ప్రభుత్వం ద్వారా కేంద్రానికి పంపిస్తారు.మొత్తం ఐదు ఫ్లై ఓవర్లను ప్రతిపాదిస్తున్నారు.. ఇవన్నీ విజయవాడకు దగ్గరలో హైదరాబాద్-విజయవాడ నేషనల్ హైవే 65పై ప్లాన్ చేస్తున్నారు. 'గొల్లపూడి బైపాస్ టుకనకదుర్గ ఫ్లై ఓవర్ (2.50 కిమీ), కనకదుర్గ ఫ్లై ఓవర్ ల్యాండింగ్ టు పీఎన్‌బీస్ టు కనకదుర్గ వారధి జంక్షన్ మీదుగా స్క్రూబ్రిడ్జి (5 కిమీ), ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ ( 1.3 కిమీ), బెంజిసర్కిల్ టు కానూరు(9 కిమీ), నిడుమోలు (700 మీటర్లు) ఫ్లై ఓవర్లు' అని ప్రతిపాదిస్తున్నారు. త్వరలోనే వీటిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది అంటున్నారు.ఈ నేషనల్ హైవే 65 విస్తరణకు సంబంధించి విజయవాడ దగ్గర రెండు వేర్వేరు డీపీఆర్‌లు తయారు చేయాలని భావించారు. అయితే అభ్యంతరాలు వచ్చాయి. విజయవాడ దగ్గర అవసరమైన ఫ్లైఓవర్లపై కూడా క్లారిటీ లేకుండా పోయింది. ప్రజా ప్రతినిధులు కూడా ఈ హైవే విస్తరణకు సంబంధించి అవసరమైన చోట ఫ్లైఓవర్లను నిర్మించాలని పలు సందర్భాల్లో అధికారుల్ని కోరారు. దీంతో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు కూడా సానుకూలంగా స్పందించి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విజయవాడ నుంచి ట్రాఫిక్ ఫ్రీ జర్నీకి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ ఫ్లై ఓవర్లు చాలా కీలకం



అంటున్నారు.విజయవాడ బెంజిసర్కిల్ టు మచిలీపట్నం.. హైదరాబాద్ టు గొల్లపూడి బైపాస్ కనకదుర్గ ఫ్లైఓవర్ వరకు విస్తరించాలని ఎంపీలు కేశినేని చిన్ని, వల్లభనేని బాలశౌరిలు ప్రతిపాదనల్ని తెరపైకి తెచ్చారు. బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ స్క్రూ బ్రిడ్జి నుంచి కనకదుర్గ ఫ్లైఓవర్ వరకు నాలుగు లైన్లుగా విస్తరణ లేదు. ఈ క్రమంలో ఇక్కడ ఫ్లైఓవర్ తీసుకొస్తే నేషనల్ హైవే 65 ఆరు వరుసలుగా విస్తరణ పూర్తవుతుంది.. రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టొచ్చంటున్నారు. అందుకే ఎంపీలు ఈ ఫ్లై ఓవర్ల నిర్మాణాన్ని పదే, పదే ప్రస్తావించారు. హైదరాబాద్ టు విజయవాడ నేషనల్ హైవే 65ను మచిలీపట్నం వరకు ఒకే డీపీఆర్ రూపొందించాలని నిర్ణయించారు. మొత్తం మీద నేషనల్ హైవే 65కు సంబంధించిన విస్తరణ పనులు మరింత వేగవంతం అయ్యాయి.

# కొత్త బ్రిడ్జి అందుబాటులోకి.. ట్రాఫిక్ కష్టాలు తీరినట్లే, 6 కిలోమీటర్ల చుట్టూ తిరగక్కర్లేదు



అమరావతి :విశాఖపట్నంలో మరో బ్రిడ్జి అందుబాటులోకి రానుంది. ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పిపోనున్నాయి. కాన్వెంట్ జంక్షన్ నుంచి డాక్‌యార్డు గోస్తనీ ప్రాంతంలో కొత్తగా బ్రిడ్జి. ప్రస్తుతం ఈ బ్రిడ్జిపైకి వాహనాలను అనుమతిస్తున్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో వాహనాలను అనుమతిస్తారు.. ఆరు కిలో మీటర్లు చుట్టూ తిరిగి రాకుండా ఈ బ్రిడ్జి ఎంతో ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.విశాఖపట్నంవాసులకు తీపికబురు.. మరో కొత్త బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. నగరంలోని కాన్వెంట్ జంక్షన్ నుంచి డాక్‌యార్డు గోస్తనీ గేటు వరకూ భారీ బ్రిడ్జిని నిర్మించిన సంగతి తెలిసిందే. ఈ బ్రిడ్జిపై ఆదివారం నుంచి వాహనాల రాకపోకలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రెండేళ్ల తర్వాత ఈ బ్రిడ్జి అందుబాటులోకి వస్తుండటంతో ప్రజల కష్టాలు తీరాయి. ముఖ్యంగా ఇండస్ట్రియల్ ఏరియా, గాజువాక ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తొలగిపోయాయి. ప్రస్తుతం విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ, మిలాన్ జరుగుతుండటంతో.. ఈ బ్రిడ్జిపై నుంచి వీఐపీల వాహనాలను మాత్రమే అనుమతిస్తున్నారు. ఆ తర్వాత పూర్తి స్థాయిలోబ్రిడ్జిపై వాహనాల రాకపోకలకు అనుమతిస్తారు.విశాఖపట్నం డాక్‌యార్డ్ దగ్గర సర్దార్ పటేల్ బ్రిడ్జి, డాక్‌యార్డ్ గోస్తనీ గేటు టు కాన్వెంట్ జంక్షన్ వరకూ ఎగువ ప్రాంతంలో బ్రిడ్జిల్ని పునర్ నిర్మిస్తున్నారు. 2024లో ఈ పనులు ప్రారంభించిన సంగతి తెలిసిందే.. అంటే రెండేళ్ల క్రితం. ముందుగా ఈ బ్రిడ్జిలలో సర్దార్ పటేల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేశారు.. వాహనాలు రాకపోకలు కొనసాగుతున్నాయి. ఇండస్ట్రియల్ ఏరియా నుంచి వెళ్లే వాహనదారులు డాక్‌యార్డు బ్రిడ్జి దాటిన తర్వాత ఎస్‌ఆర్ కంపెనీ ముందు ఉన్న బ్రిడ్జి మీదుగా కాన్వెంట్ జంక్షన్‌కు వెళుతున్నారు. విశాఖ వైపు నుంచి వచ్చే సమయంలో పోర్ట్‌రోడ్డులో6 కిలోమీటర్లు చుట్టూ తిరిగాల్సి వచ్చేది. ఈ కాన్వెంట్ జంక్షన్ నుంచి డాక్‌యార్డు గోస్తనీ గేటు అందుబాటులోకి వస్తే అలా చుట్టూ తిరిగి రావాల్సిన అవసరం ఉండదు. అలాగే ట్రాఫిక్ ఫ్రీ జర్నీ ఉంటుంది. అలాగే ఈ బ్రిడ్జి పక్కనే కొత్తగా మరో రోడ్డు కూడా వేయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పోయాయి.ఇదిలా ఉంటే.. విశాఖపట్నంలో నావెల్ బేస్‌లో మిలాన్ విలేజ్ ప్రారంభమైంది. విశాఖ బీచ్ రోడ్డులో అంతర్జాతీయ సిటీ పరేడ్ ఈ నెల 19న నిర్వహిస్తారు. ఈ పరేడ్‌లో మొత్తం 7-8 దేశాలకు చెందిన నావికా బ్యాండ్లు భాగస్వామ్యం కానున్నాయి. 'ఈనెల 21 వరకు మిలాన్ విలేజ్ కొనసాగనుండగా.. ఈ మిలాన్ విలేజ్‌లో మిలాన్, ఐఎఫ్‌ఆర్‌కు సంబంధించిన టోపీలు, బ్యాగ్‌లు, కొయ్యబొమ్మలు, మట్టి కుండలు, రుచికరమైన వంటల స్టాల్స్, చేనేత, హస్తకళల ప్రదర్శన ఏర్పాటు చేశారు' అని అధికారులు తెలిపారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# పంచాయతీల అభివృద్ధికి శ్రీకారం చుట్టాలి: కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



**రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 16:** అక్షరాంధ్ర కార్యక్రమాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి, పంచాయతీల అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. అక్షరాంధ్ర, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీల అభివృద్ధి, డి ఆర్ డి ఏ, సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీల అభివృద్ధిపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సోమవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వయోజన విద్య ప్రతిరోజు సమర్థంగా కొనసాగించాలని కలెక్టర్ చెప్పారు. ప్రతిరోజు చదువు చెప్పడం, వర్క్ సీట్లు రాయడం, విద్యా బోధనపై వీడియోలు సెండ్ చేయడం విధిగా జరగాలని ఆదేశించారు. 381 సచివాలయాలలో జరిగే అక్షరాంధ్ర కార్యక్రమాలను తప్పనిసరిగా ఏపీఎంలు, ఎంపీడీవోలు తనిఖీలు చేయాలన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. చీరాలలో సక్రమంగా జరగకపోవడం ఏమిటని నిలదీశారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటా చెత్త సేకరణ పక్కాగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. బహిరంగ మలవిసర్జన అరికట్టడంలో నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఇంటి పన్నులు రూ.38.61 కోట్లు, నీటి పన్నులు రూ.6.03కోట్లు వసూలు చేయాలని లక్ష్యాలు అధిగమించాలన్నారు. పంచాయతీల అభివృద్ధి కొరకు అన్ని రకాల పన్నులు సరైన పద్ధతులు వసూలు జరిగేలా అధికారులు దృష్టి సారించాలన్నారు. గ్రామాలకు ఆర్థిక వనరులు పెరిగేలా కృషి చేయాలన్నారు. స్వామిత్వ సర్వేలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. నిర్వహించాలన్నారు. డ్వాక్రా మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు రూ.762 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ కి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం రూ.147 కోట్లు మాత్రమే మహిళలకు పంపిణీ చేయడంపై ఆరా తీశారు. అలాగే శ్రీనిధి రుణాలు లక్ష్యాలను చేరుకోక పోవడంపై ప్రశ్నించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయడం లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. క్షేత్ర స్థాయిలోని డిఆర్డిఏ అధికారులు వీటిని విస్మరించి ఏం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఏపీఎంల పనితీరు సరిగా లేదని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. పద్ధతి మార్చుకోకపోతే క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. కొల్లూరు, చుండూరు మండలాలలో అన్నింటిలోనూ దిగువగా ఉండడంపై నిలదీశారు. మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని విస్మరించడం మంచి పద్ధతి కాదన్నారు. మహిళల అభ్యున్నతికి సహకరించాలని పలు సూచనలు చేశారు. ఎస్సీ జనాభా అధికంగా ఉన్న గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వాటికి అనుసంధానించాలన్నారు. రూ.1.80కోట్లు ఆదర్శ గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు కాగా తక్షణమే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జలజీవన్ మిషన్ కింద తాగునీటి సరఫరా పైపు లైన్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. బాపట్లలో పురోగతి తక్కువగా ఉండడంపై ఆరా తీశారు. తాగునీటి పరీక్షల నమూనాల సేకరణ నూరు శాతం జరగాలన్నారు. బాపట్ల, చుండూరు మండలంలో సరిగా లేకపోవడంపై నిలదీశారు. సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. అమర్తలూరు మండలంలో పురోగతి లేకపోవడంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డి ఆర్ ఓ లవన్న, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, డిఆర్డిఏ పిడి బి సింగయ్య, వయోజన విద్య జిల్లా కోఆర్డినేటర్, ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

## జిల్లా వైద్యశాఖ అధికారిని డాక్టర్ విజయమ్మ



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 16:
బాపట్ల జిల్లావ్యాప్తంగా నులిపురుగుల నివారణ కోసం మంగళవారం ఉచితంగా మాత్రలు పంపిణీ చేయనున్నారని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణిడాక్టర్ ఎస్.విజయమ్మ సోమవారం తెలిపారు. బాపట్ల జిల్లాప్రధానంగా ఈ నులిపురుగులు చిన్నారులలో రక్తహీనతకు దారితీస్తాయి, శారీరక మానసిక ఎదుగుదలకు ఆటంకంగా మారతాయి ,కడుపులో నొప్పి, మంట, వికారము కలిగిస్తాయి. దీనివల్ల ఆహారం సహించదు ,ఆకలి ఉండదు, శారీరక మానసిక ఎదుగుదల లోపాలు కలుగుతాయని చెప్పారు .వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. ఈ నులిపురుగుల నివారణ కేవలం ఒకే ఒక ఆల్బెండజోల్ మాత్రం మింగించడం వలన దీనిని నివారించవచ్చు అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఒక సంవత్సరము నుండి 19 ఏళ్లలోపు పిల్లలకు ఈ ఆల్బెండజోల్ మాత్రలు మధ్యాహ్నం భోజనం తర్వాత చప్పరించే విధంగా చూడాలి జిల్లాలో మొత్తము 3,29,850 మంది చిన్నారులకు నులిపురుగుల మందు పంపిణీ చేయబడుతుంది. 17వ తేదీ అనగా మంగళవారము అనారోగ్య కారణంగా ఈ మాత్రలు తీసుకొనని పిల్లలకు ఫిబ్రవరి 24వ తేదీన మింగించడం జరుగుతుంది. కాబట్టి ప్రతి విద్యార్థిని, విద్యార్థులు అందరూ ఈ మాత్రను తీసుకునే విధంగా ఉపాధ్యాయులు, అంగన్వాడీకార్యకర్తలు, వైద్య సిబ్బంది కలిసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# ఫోక్సో కేసులో నిందితుడికి 10 ఏళ్లు జైలు శిక్ష

## రూ.6 వేలు నగదు జరిమానా: జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 16: మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. బాపట్ల జిల్లా కారంచేడు పోలీస్ స్టేషన్ పరిధిలో 2020 సంవత్సరంలో 7 సంవత్సరాల వయస్సు గల మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడికి ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె. శైలజ 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.6 వేలు జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారని ఆయన తెలిపారు. వాటి వివరాల్లోకి వెళితే కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన 7 సంవత్సరాల మైనర్ బాలిక 29.09.2020న మధ్యాహ్నం తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లడంతో ఇంటి వద్ద ఒంటరిగా ఆడుకుంటుంది. అదే గ్రామానికి చెందిన నల్లగొర్ల శ్రీనివాసరావు పప్పులు, చాక్లెట్లు కొనిస్తానని మాయమాటలు చెప్పి ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అనంతరం బాలిక తల్లిదండ్రులకు విషయం తెలుపగా వారు ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి కారంచేడు ఎస్.ఐ ఆర్. అహ్మద్ జాని కేసు నమోదు చేశారు. వెంటనే అప్పటి చీరాల ట్రైనింగ్ డీఎస్పీ శ్రవంతి రాయ్ దర్యాప్తు ప్రారంభించి, మైనర్ బాలిక, ఫిర్యాదుదారు ఇతర సాక్షులను విచారించి వారి వాంగ్మూలాలు నమోదు చేశారు. నేరస్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, నిందితుడిపై మోపబడిన అభియోగాన్ని తగిన సాక్ష్యాధారాలతో నిరూపించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. నేరస్థలం, బాధితురాలు, నిందితుడి వద్ద సేకరించిన భౌతిక సాక్ష్యాలను నిపుణుల పరిశీలనకు పంపించారు. నిపుణుల నివేదికలను ఇతర సాక్ష్యాలతో కలిపి సంబంధిత కోర్టులో చీరాల డీఎస్పీ పి. శ్రీకాంత్ ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.సదరు కేసు ఒంగోలు స్పెషల్ కోర్టు అండ్ ఫోక్సో కోర్టులో విచారణకు రాగా, బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ స్వీయ పర్యవేక్షణలో ఇంకొల్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై.వి. రమణయ్య, కారంచేడు సబ్ ఇన్‌స్పెక్టర్ షేక్ ఖాదర్ బాష, కోర్టు కానిస్టేబుల్ వై. బాలశంకర్‌లు సాక్షులు నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి, సమయానికి కోర్టులో హాజరుపరిచారు. స్పెషల్ పీపీ గొట్టిపాటి శ్రీనివాసరావు కోర్టులో వాదించి నిందితునిపై మోపబడిన నేరాన్ని తగిన సాక్ష్యాలతో నిరూపించారు. ఒంగోలు స్పెషల్ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె. శైలజ సాక్షులు తెలిపిన వాంగ్మూలాలు, దర్యాప్తు అధికారి సేకరించిన భౌతిక ఆధారాలను పరిగణలోకి తీసుకుని ఫిబ్రవరి 16 సోమవారం నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.6 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాలికలు, మహిళలపై జరిగిన నేరాలకు, ఇతర తీవ్రమైన నేరాలకు సంబందించిన కేసులను వేగంగా దర్యాప్తు నిర్వహించి నిర్ణీత గడువులోపు కోర్టుల్లో ఛార్జ్ షీట్ దాఖలు చేసి, విచారణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సాక్షులకు భయం లేకుండా సాక్ష్యం చెప్పేలా తర్ఫీదు ఇవ్వడం వల్లనే నిందితులకు శిక్షలు పడుతున్నాయని తెలిపారు. మహిళలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కోర్టు ట్రయల్ మానిటరింగ్ జరుగుతోందన్నారు. అందువల్లే ఏ కేసులోనూ ముద్దాయి తప్పించుకునే అవకాశం లేకుండా బలమైన సాక్ష్యాలను న్యాయ స్థానం ముందు ఉంచగలుగుతున్నామన్నారు. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కేసు దర్యాప్తును వేగవంతంగా నిర్వహించి, ముద్దాయిని అరెస్ట్ చేసి, భౌతిక సాక్ష్యాలను కోర్టుకు సమర్పించి, సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ నిర్వహించి నిందితుడికి జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బంది, పీపీలను జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు.

# మా చందోలు గ్రామాన్ని కాపాడండి అయ్యా......

## జల కాలుష్యం వల్ల పంట భూములు కూడా నాశనము అయ్యే పరిస్థితి నెలకొంది.: చందోలు గ్రామ ప్రజలు



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 16: క్యాన్సర్ అనే మహమ్మారి వల్ల గత రెండు నెలల్లో20 మందికి పైగా మృతి చెందటం జరిగిందని మా చందోలు గ్రామాన్ని కాపాడండి అయ్యా అంటూ రామ దండు లాగా సోమవారం కలెక్టర్ ను కలవడానికి వచ్చిన చందోలు గ్రామస్తులు పిజిఆర్ఎస్ నందు వినతి పత్రం అందజేయడానికి వచ్చారు. ఈ సందర్భంగా టిడిపి యువజన నాయకుడు నిజాం మాట్లాడుతూ కాలుష్యం వల్ల ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్నామని, జల కాలుష్యం, వాయుకలుష్యంతో భయాందోళనకు గురి కావలసిన పరిస్థితి ఏర్పడిందని, జల కాలుష్యం వల్ల పంట భూములు కూడా నాశనము అయ్యే పరిస్థితి నెలకొంది అన్నారు. అంతే కాకుండా చందోలు గ్రామం అనేది బాపట్ల నియోజకవర్గంలో పెద్ద పంచాయితీ. ఇక్కడ సుమారుగా 10వేలు మందికి పైగా ప్రజలు బ్రతుకుతూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఇదంతా ఆ రోజుల్లో ఇలా ఉండేవారము అని ఇప్పటి తరానికి చెప్పటానికి మాత్రమే ఇప్పటి పరిస్థితి నెలకొంది. అసలు నేటి బాలలు రేపటి పౌరులు అనే నినాదం ఫలిస్తుందా లేదా అనే అయోమయంలో ప్రతి ఒక్కరు ఉన్నారు. గ్రామం లో కాలుష్యం వల్ల గ్రామం నుండి దూర ప్రాంతాలకు వెళ్లి జీవనం సాగించే దుస్థితి చందోలు గ్రామానికి పట్టింది అంటే అతిశయోక్తి కాదు. ఇంత జరుగుతున్నా గ్రామం పై మమకారం తో ప్రజలు ఇక్కడే జీవించాలి అనే సంకల్పంతో ఎంత మంది అధికారులకు చెప్పనా ఫలితం శూన్యం గా ఉంది. అంటే కాలుష్యం సృష్టించి తమ జేబులు నింపుకోవటంకోసం పేదల కడుపు కొడుతూ ప్రజల జీవితాలు చింపుతున్నారు అనేది బహిరంగ రహస్యం. అసలు ఇలాంటి కాలుష్యం కి కారణం అయిన అనేక పరిశ్రమలు ప్రజల జీవనం కోసం మూసిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. వాటిని పరిగణనలోకి తీసుకొని, ప్రజల భావాలను కూడా గమనించి కాలుష్యం లేకుండా చేయాలి అని చందోలు గ్రామ ప్రజల కోరిక. ఈ గ్రామం అనేది అటు ఆధ్యాత్మిక వనరుగా ఎన్నో ప్రదేశాల నుండి భక్తులు ఇక్కడికి వస్తుంటారు. అంతే కాకుండా ఉన్నత స్థానంలో ఉన్న అధికారులు, నాయకులు కూడా గ్రామ దేవత అయిన భగళాముఖి అమ్మవారి దర్శనం కోసం, లింగోద్భవ స్వామి, చెన్నకేశవ స్వామి దర్శనం కోసం వస్తూ ఉంటారు. ఇలా పర్యాటక రంగంలో కూడా అగ్రగామిగా ఉన్న గ్రామ పరిస్థితి ఇలా దుర్భరంగా ఉండటం వల్ల దూర ప్రాంత ప్రజల జీవనంలో కూడ ఇబ్బంది పరిస్థితి నెలకొనే అవకాశం ఉంది. అంతే కాకుండా సుమారుగా 2500ఎకరాల భూమి వ్యవసాయాదారిత ప్రజలు ఇక్కడ ఉన్నారు. పంట కోసం నీరు పెడితే పంట నాశనం అయ్యే పరిస్తితి ఇక్కడ ఉంది అని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడ కులాలకు, మతాలకు సంబంధం లేకుండా దైవ సేవలో అందరూ కూడా నిమగ్నం అవుతారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వడ్డీ పోలేరమ్మ ఆలయ వారోత్సవాలు

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 16 బాపట్ల పట్టణంలోని మూడో వార్డులో ఉన్న శ్రీ వడ్డీ పోలేరమ్మ ఆలయంలో వారోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి, వేదమంత్రాల నడుమ విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు విన్నకోట విచ్చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. పూజ కార్యక్రమం అనంతరం ఆయన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులకు ప్రసాదంగా అన్నదానం ఏర్పాటు చేయడంతో పాల్గొన్నవారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు



వడ్లమూడి వెంకటేశ్వర్లు పాల్గొని ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. అలాగే ఈ కార్యక్రమంలో జనసేన బాపట్ల రూరల్ మండల అధ్యక్షుడు దాసరి ఏసుబాబు, బాపట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, పసుపులేటి మహేష్, ఈమని మణిదీప్, విజయరావు, నరేష్, ఫణి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హోమియో వైద్యంపై అవగాహన



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 16:
చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ హోమియో వైద్యనిపుణులు డాక్టర్ దేగల శ్రీనివాస్ రోటరీ కమ్యూనిటీ హాలు నందు ఆదివారం హోమియో వైద్య విధానం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డా.దేగల శ్రీనివాస్ మాట్లాడుతూ హోమియో పిల్స్ వాడినందున మధుమేహ రోగులకు ఎలాంటి యిబ్బంది వుండదని, శస్త్ర చికిత్సలకు తప్ప, మొల్లలు,ఫిషర్, పిస్టులా, చర్మ వ్యాదులకు, నడుము, మోకాళ్ళ నొప్పులకు, జలుబు, జ్వరం, పేగులకు సంబందించిన అన్ని రకాల వ్యాధులకు శాశ్వత చికిత్స విధానం వున్నదని,ఉ ల్లిపాయ, చిన్నుల్లిపాయ బాగా తగ్గించి తినాలని, నరాలకు సంబంధించిన అల్లోపతి మందులతో బాటు హోమియో మందులు కూడా వాడుకోవచ్చున్నారు. హోమియో వాడిన తర్వాత అరగంట ఏమి తినకుండ వుండాలని, సైడ్ ఎఫెక్ట్ లేని మందులని 200 సంవత్సరాల నుండి హోమియో వైద్యం ప్రాచుర్యం పొందినదని తెలియజేశారు. తదుపరి న్యూఢిల్లీలో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 21కె మారథాన్ పోటీలలో పాల్గొననున్న వేటపాలెం మండలం పందిళ్ళపల్లికి చెందిన అథ్లెటిక్స్ క్రీడాకారుడు రాయిడి ప్రదీప్‌కు ఖర్చుల నిమిత్తం రూ. 5,000 నగదు అందజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ జాలాది కృష్ణమూర్తి, సెక్రటరీ తిరుమలశెట్టి లక్ష్మీప్రతాప్, పోలుదాసు రామకృష్ణ, డా. శ్రీనివాస్, హేమంత్ కుమార్, శ్రీనివాస బాబు, డి.వి. సురేష్, డా. బాబూరావు, స్వామి, రమణారావు, శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, సురేష్, రమేష్, మురళీకృష్ణ, ప్రసాద్, శంకరరెడ్డి, ప్రసాద్, వెంకటేశ్వరరావు, సురేష్, రఘుకుమార్, వీరాంజనేయులు, రామారావు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.



# Historic Day: Bill Gates Arriving In Amaravati!



The capital city of Andhra Pradesh, Amaravati is preparing for one of its historic days as global entrepreneur and philanthropist Bill Gates is arriving here tomorrow. Here is a look into the story behind the same.ill Gates, Founder of Microsoft and Chairman of the Bill & Melinda Gates Foundation, is scheduled to visit Amaravati tomorrow. His visit has triggered last minute preparations across key routes in the capital region.Following the instructions of Amaravati Development Corporation Chairperson and Managing Director D Lakshmi Parthasarathi, officials have taken up beautification works along the roads that dignitaries will use during the visit. The focus is mainly on Krishna Karakatta, the Seed Axis Road, and the N 9 roads leading towards the State Secretariat.Nearly 10 kilometers of road stretch is being repaired and resurfaced to ensure smooth travel. Authorities are also repainting road dividers with fresh and bright colors to enhance the visual appeal and create a welcoming atmosphere for the distinguished guest.Workers have been deployed on a priority basis to complete the works within a tight deadline. The sudden speed of development activity has drawn attention, with residents noting the rapid transformation of these stretches ahead of the high profile visit.Officials say the arrangements reflect the importance of the visit and aim to present Amaravati in the best possible light.

# Pakistan Army Chief Faces ID Check at Munich Security Conference

A video from Germany has gone viral after Pakistan Army chief Asim Munir was briefly questioned by security staff at a major global event in Munich. The incident happened when he arrived to attend the Munich Security Conference, one of the world's most important meetings on global security and peace.Asim Munir who holds the rank of Field Marshal reached Munich along with his official team. While entering the conference venue, a security officer noticed that Munir's identity card was not clearly visible. The officer politely tapped on his badge and asked him to turn the ID card around so it could be seen properly. This moment was captured on video and quickly spread across social media platforms.Although the situation was resolved within seconds and Munir was allowed to proceed, the video attracted wide attention. Many users online discussed how security rules are strictly followed at international events, regardless of a person's position or power.At the same time, protests were taking place outside the conference venue. A Germany-based Sindhi political group, Jeay Sindh Muttahida Mahaz, strongly opposed Asim Munir's participation in the conference. Members of the group raised slogans and displayed placards accusing the Pakistan Army of human rights violations.The group's chairman, Shafi Burfat, issued a formal statement expressing serious concern over Munir being invited to such a high-profile global forum. The statement was addressed to international bodies including the United Nations, the European Union, and the German government. Burfat described Munir's presence as “deeply troubling” and urged world leaders to take notice of alleged human rights issues in Pakistan.The Munich Security Conference is held every year and brings together global leaders, diplomats, defence officials, and policy experts. Discussions at the event focus on international peace, security challenges, and conflict resolution. Because of its global importance, participation in the conference often attracts both attention and criticism.

# Pakistan Fans Fire Up After Defeat to India!




Pakistan has made it a habit to lose to India in the major ICC tournaments, and this was again on display as they got absolutely thrashed by the men in blue in the T20 World Cup game last night.Anger among Pakistan fans has reached extreme levels after the team's defeat against India. The loss has triggered massive criticism on social media, with supporters questioning the players' commitment and preparation.A Pakistani woman's video has gone viral in which she strongly alleged that some players were seen partying with girls the night before the match. She expressed frustration, saying that instead of focusing on such a crucial game, the team appeared distracted and careless.At the same time, another video added fuel to the controversy. Mohsin Naqvi was seen leaving the stadium midway through the match. Pakistan had already lost half of their wickets, and the batting collapse was evident.His early exit quickly became a talking point online, with many fans interpreting it as a sign of disappointment and frustration. Critics argued that leaving before the match concluded sent a negative message at a time when the team needed visible support.The combination of poor on field performance and these viral moments has intensified the backlash. Fans are demanding accountability, better discipline, and serious changes within the team setup. The defeat has clearly gone beyond just a cricket result, turning into a broader debate about professionalism and responsibility.

# Shocker: 9 Lakh Indians Gave Up Citizenship: Here's Why?





The volume of the Indian population, travelling abroad for better employment opportunities and higher studies has been going up almost on a yearly basis. Now it is shocking to note that Indians have been giving up their passport as well at an aggravated pace.Nearly nine lakh Indians have renounced their Indian citizenship over the last five years, according to data shared by the Ministry of External Affairs. The figures reveal a steady and significant outflow, especially after the pandemic period.In 2019, around 1.4 lakh Indians gave up their citizenship. The numbers dipped in 2020 to 85,300, largely due to global travel restrictions and disruptions caused by Covid. However, the trend sharply reversed in 2021, with 1.63 lakh people surrendering their Indian passports.The highest spike was recorded in 2022, when 2.25 lakh Indians renounced their citizenship. The numbers remained high in the following years as well. In 2023, about 2.16 lakh people gave up Indian nationality, and in 2024 the figure stood at 2.06 lakh.Overall, the data shows that nearly nine lakh Indians have chosen foreign citizenship between 2019 and 2024. While the pandemic temporarily slowed the numbers, the post Covid period witnessed a sharp surge.The consistent rise over the last three years suggests a continuing trend of Indians settling abroad and formally adopting citizenship in other countries for work, business, education, or long term residency opportunities.

# Beware Indians, Don't Post Against ICE Anymore!



It is already known that the United States immigration authorities have been going pretty hard against the immigration population. Now they are going a step further, and let us have a look into the story that is in development.With immigration enforcement tightening under agencies like U.S. Immigration and Customs Enforcement and policy oversight from the Department of Homeland Security, Indians living in the United States must be extremely careful and fully aware of the rules that govern their stay.Whether someone is on an H1B, F1, tourist, or dependent visa, strict compliance is essential. Even small violations such as overstaying a visa, unauthorized employment, incorrect documentation, or failing to maintain student status can lead to serious consequences.In recent years, scrutiny around visa renewals, work authorization, and immigration records has increased. Social media activity can also come under review during visa processing or background checks, so it is wise to remain responsible and cautious online.Students must ensure they follow all academic requirements and maintain proper enrollment status. Working professionals should confirm that their employment matches their visa terms.Those changing jobs must verify transfer procedures are properly completed. Keeping copies of all immigration documents and maintaining updated records is critical.Indians should also stay informed through official government sources rather than rumors. Consulting qualified immigration attorneys before making major decisions can prevent costly mistakes. The United States offers tremendous opportunities, but maintaining legal compliance and personal responsibility is more important than ever to protect one's future.







# చరిత్ర సృష్టించిన రషీద్ ఖాన్- ఒకే ఒక్కడు: దరిదాపుల్లో కూడా ఎవరూ లేరు




ఆఫ్ఘనిస్తాన్ కేప్టెన్, టాప్ క్లాస్ స్పిన్ బౌలర్ రషీద్ ఖాన్.. సరికొత్త రికార్డు నెలకొల్పాడు. చరిత్ర సృష్టించాడు. టీ20 ఫార్మట్ లల్లో 700 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. ఇది రికార్డు. ఇప్పటివరకు ఈ షార్ట్ ఫార్మట్ క్రికెట్ లో ఏ బౌలర్ కూడా ఇన్ని వికెట్లు పడగొట్టలేదు. టీ20 వరల్డ్ కప్ లో భాగంగా ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తో జరుగుతున్న మ్యాచ్ సందర్భంగా ఈ ఘనతను అందుకున్నాడు రషీద్ ఖాన్. టీ20 ఇంటర్నేషనల్స్ లోనూ అతను అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు.యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తో జరుగుతున్న మ్యాచ్ లో 16వ ఓవర్‌లో మహమ్మద్ అర్ఫాన్‌ను డకౌట్ చేయడంతో 700 వికెట్ల క్లబ్ లో చేరాడు రషీద్ ఖాన్. ఇది హిట్ వికెట్. ఆ ఓవర్ మూడో బంతిని అర్ఫాన్ రివర్స్ స్వీప్ చేయడానికి ప్రయత్నించాడు. అక్కడ తడబడ్డాడు. బ్యాలెన్స్ మిస్ అయ్యాడు. బ్యాట్‌తో స్టంప్స్‌ను తాకాడు. దీంతో అర్ఫాన్. దీంతో హిట్ వికెట్ గా వెనుదిరగాల్సి వచ్చింది. దీంతో 700 వికెట్ల చరిత్రను నెలకొల్పాడు రషీద్. 2015లో అరంగేట్రం చేసినప్పటి నుంచి రషీద్ ఖాన్.. ఆఫ్ఘనిస్తాన్ ప్రధాన స్పిన్నర్‌గా ఆవిర్భవించాడు. ఇప్పటివరకు 518 టీ20 మ్యాచ్‌లను ఆడాడు. ఇందులో ఇంటర్నేషనల్స్, ఇండియన్ ప్రీమియర్ లీగ్, బిగ్ బాష్ లీగ్స్ వంటివి ఉన్నాయి. వీటన్నింట్లో కలిపి 700 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడీ రైట్ ఆర్మ్ స్పిన్ బౌలర్. అతని బౌలింగ్ యావరేజ్ 20 కంటే తక్కువే. అలాగే ఎకానమీ రేటు కూడా ఏడుకు మించిలేదు.18 సార్లు నాలుగు వికెట్లు పడగొట్టిన ఘనత అతని సొంతం. అలాగే నాలుగుసార్లు 5- వికెట్స్ హాల్ అందుకున్నాడు. టీ20ల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్ల జాబితాలో వెస్టిండీస్ బౌలింగ్ దిగ్గజం డ్వేన్ బ్రావో రెండో స్థానంలో ఉన్నాడు. 2024లో రిటైర్ అయిన డ్వేన్ బ్రావో.. టీ20 మ్యాచ్ లల్లో 631 వికెట్లు పడగొట్టాడు.టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో రషీద్ ఖాన్ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. 114 మ్యాచ్‌లలో ఈ లెగ్ స్పిన్నర్ 13.77 అద్భుతమైన సగటుతో 191 వికెట్లు పడగొట్టాడు. అతని న్యూజిలాండ్‌కు చెందిన టిమ్ సౌథీ (164 వికెట్లు) ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్నాడు. రషీద్ ప్రపంచవ్యాప్తంగా అనేక టీ20 లీగ్‌లలో ఆడుతున్నాడు. ఐపీఎల్‌లో 136 మ్యాచ్‌లలో 23.83 సగటుతో 158 వికెట్లు తీశాడు.

# ఏడ మోపైత్రా నాయనా.. కుల్దీప్, ఇషాన్‌పై హార్దిక్ పాండ్యా అసహనం!

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా మరోసారి సహనం కోల్పోయాడు. తన బౌలింగ్‌లో క్యాచ్‌లు వదిలేసిన సహచర ఆటగాళ్లపై నోరుపారేసుకున్నాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారిందిపాకిస్థాన్ ఇన్నింగ్స్ సందర్భంగా హార్దిక్ పాండ్యా వేసిన 18వ ఓవర్‌లో షాహిన్ అఫ్రిది ఇచ్చిన రెండు క్యాచ్‌లను ఇషాన్ కిషన్, కుల్దీప్ యాదవ్ వరుసగా వదిలేసారు. ఈ ఓవర్ తొలి బంతి షాహిన్ అఫ్రిది గ్లోవ్స్ తాకుతూ కీపర్ వైపు వెళ్లగా ఇషాన్ అందుకోలేకపోయాడు. ఆ మరుసటి బంతినే షాహిన్ అఫ్రిది భారీ షాట్ ఆడగా.. లాంగాన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న కుల్దీప్ యాదవ్ చేతిలో పడి బంతి బౌండరీ బయట పడింది.క్యాచ్ వదిలేయడంతో పాటు కుల్దీప్ సిక్సర్‌ను కూడా అడ్డుకోలేకపోయాడు. దాంతో తీవ్ర అసహనానికి గురైన హార్దిక్ పాండ్యా.. ముందు వాడు.. ఇప్పుడు నువ్వు.. ఏడ మోపైత్రా నాకు అని అసహనం వ్యక్తం చేశాడు. ఇదే ఓవర్ అఖరి బంతికి ఉస్మాన్ తారిక్‌ను క్లీన్ బౌల్డ్ చేసిన హార్దిక్ భారత విజయాలాంఛనాన్ని పూర్తి చేశాడు.ఈ మ్యాచ్ అనంతరం కుల్దీప్ యాదవ్‌ను హార్దిక్ పాండ్యాతో పాటు సూర్యకుమార్ యాదవ్ మందలించాడు. ఈజీ క్యాచ్ పట్టకపోతే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణంగా కుల్దీప్ యాదవ్ లాంగాన్‌లో ఫీల్డింగ్ చేయడు. కానీ అప్పటికే భారత విజయం లాంఛనం కావడంతో ప్రాక్టీస్ కోసం అతన్ని లాంగాన్‌లో ఉంచారు. కానీ అతను సునాయస క్యాచ్‌ను నేలపాలు చేయడంతో పాటు సిక్సర్‌ను అడ్డుకోలేకపోయాడు. భారత్ విజయం ఖాయమైంది కాబట్టి ఎలాంటి నష్టం జరగ లేదు. కానీ కీలక మ్యాచ్‌ల్లో ఇలాంటి ఈజీ క్యాచ్‌లు వదిలేస్తే ఎలా? అని ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుల్దీప్ యాదవ్ ఫీల్డింగ్‌లో వీక్ అనే సంగతి తెలిసిందే. ఈ కారణంతోనే గతంలో రోహిత్ శర్మ చేతిలో కూడా అతను తిట్లు తిన్నాడు.ఈ మ్యాచ్‌లో భారత్ 61 పరుగుల తేడాతో విజయం సాధించి సూపర్-8 బెర్త్ దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 175 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్‌తో పాటు సూర్యకుమార్ యాదవ్(29 బంతుల్లో 3 ఫోర్లతో 32), శివమ్ దూబే(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 27) విలువైన పరుగులు చేశారు. పాకిస్థాన్ బౌలర్లలో సైమ్ అయుబ్(3/25) మూడు వికెట్లు తీయగా.. ఉస్మాన్ తారిక్(1/24), సల్మాన్ అఘా, షాహిన్ షా అఫ్రిదిలకు చెరో వికెట్ దక్కింది.అనంతరం పాకిస్థాన్ 18 ఓవర్లలో 114 పరుగులకు కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. వికెట్ కీపర్ ఉస్మాన్ ఖాన్(34 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 44) ఒక్కడే రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(2/17), అక్షర్ పటేల్(2/29), వరుణ్ చక్రవర్తి(2/17), హార్దిక్ పాండ్యా(2/16) రెండేసి వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్, తిలక్ వర్మ చెరో వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో టీమిండియా సూపర్-8 బెర్త్ దక్కించుకుంది. నెదర్లాండ్స్‌తో బుధవారం తమ ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడనుంది.

# హిట్ సిరీస్ ఫినాలే కోసం శైలేష్ అదిరిపోయే ప్లాన్



తెలుగు థ్రిల్లర్ సినిమాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన హిట్ ఫ్రాంచైజ్ ఇప్పుడు మరింత భారీ ప్లాన్‌తో ముందుకు సాగుతోంది. ఇప్పటికే మూడు భాగాలతో ప్రేక్షకుల మెప్పు పొందిన ఈ సిరీస్, మొత్తం ఏడు భాగాలుగా రూపుదిద్దుకుని చివరికి ఒక గ్రాండ్ ఫినాలేతో ముగియనుందని డైరెక్టర్ శైలేష్ కొలను అధికారికంగా ప్రకటించారు. ముఖ్యంగా ఏడో భాగంలో ఇప్పటివరకు వచ్చిన అన్ని హీరోలు ఒకే కథలో కలుసుకుని, అవెంజర్స్ స్టైల్ లో కేసును సాల్వ్ చేయబోతున్నారనే సంకేతాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.హిట్: ది ఫస్ట్ కేస్ట్ లో విశ్వక్ సేన్ తన గంభీరమైన నటనతో ఫ్రాంచైజ్‌కు బలమైన పునాది వేశారు. ఆ తర్వాతి భాగంలో అడివి శేష్ మరింత మానసిక ఉత్కంఠను జోడించి కథను విస్తరించారు. రీసెంట్ గా హిట్ 3లో నాని నటన, కథన శైలి హిట్ ఫ్రాంచైజ్ ను మరో స్థాయికి తీసుకెళ్లాయి. ప్రతి భాగంలో వేర్వేరు పోలీస్ అధికారుల కథలను చూపిస్తూ, ఒకే యూనివర్స్‌లో కేసులు, సూచనలు, లింక్ చేస్తూ సాగుతున్న తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది.హిట్3 క్లైమాక్స్ లో తమిళ స్టార్ హీరో కార్తీని ఫిక్స్ చూపించి హిట్4లో అతనే హీరో అని క్లూ ఇచ్చిన టీమ్, హిట్4తో ఫ్రాంచైజ్‌ను పాన్ ఇండడియా స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. భాషా హద్దులను దాటి, క్రైమ్ థ్రిల్లర్ కథనాన్ని మరింత విస్తృతంగా చూపించాలనే టార్గెట్ తోనే కార్తీని సెలెక్ట్ చేశారని సినీ వర్గాలు చెబుతున్నాయి. హిట్4 తర్వాత మిగిలిన భాగాలు వరుసగా రాబోతున్నాయి. చివరికి ఏడో భాగంలో ఇప్పటివరకు వచ్చిన ఆరు మంది హీరోలు ఒకే కథలో భాగమవుతారని డైరెక్టర్ శైలేష్ రీసెంట్ గా క్లారిటీ ఇచ్చారు.కాగా ప్రస్తుతం శైలేష్ కొలను, శ్రీకాంత్ తనయుడు మేక రోషన్‌తో 'ఏమో ఏమో ఇది' అనే ప్రేమ కథా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా పూర్తైన వెంటనే హిట్ 4 సెట్స్ పైకి వెళ్లే అవకాశముందని సమాచారం. వాల్ పోస్టర్ సినిమాస్ బ్యానర్‌పై నాని నిర్మాతగా నిర్మితమవుతున్న ఈ ఫ్రాంచైజ్, నిర్మాణ పరంగా కూడా మంచి స్థాయిలో కొనసాగుతోంది. తెలుగు చిత్ర పరిశ్రమలో ఫ్రాంచైజ్‌లకు ఉన్న ఆదరణ పెరుగుతున్న వేళ, హిట్ సిరీస్ కొత్త ట్రెండ్‌కు నాంది పలికిందని చెప్పవచ్చు. ఒక్కో భాగంలో ఒక్కో కథ, ఒక్కో హీరో, తర్వాత ఒకే పెద్ద కథానికలో భాగమవుతుండటం ఈ సిరీస్ ప్రత్యేకత. ఇప్పుడు ఏడో భాగం కోసం వేసిన గ్రాండ్ ప్లాన్ చూస్తుంటే, తెలుగు సినిమాల్లోనే తొలిసారి ఈ స్థాయిలో మల్టీ-హీరో యూనివర్స్ ముగింపు చూడబోతున్నామన్న అంచనాలు పెరుగుతున్నాయి.ఇక ముందు రానున్న భాగాల్లో మరిన్ని క్రాస్ రిఫరెన్సులు, పాత కేసులకు కొత్త లింకులు, పాత్రల మధ్య అనుబంధాలు బయటపడే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తంగా, హిట్ సిరీస్ ఒక సాధారణ క్రైమ్ థ్రిల్లర్ నుంచి ఒక విస్తృత సినీ ప్రపంచంగా మారబోతోందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# మమత మోహన్ దాస్‌ని మోసం చేసిన నటుడు?



గాయని కం నటి మమతా మోహన్ దాస్ తన జీవితంలోని అత్యంత కష్టతరమైన ఎపిసోడ్స్ గురించి, వ్యక్తిగత నష్టాల గురించి ఇటీవల ఒక పాడ్ కాస్ట్‌లో వెల్లడించారు. ముఖ్యంగా ప్రేమలో నమ్మక ద్రోహం, మోసం గురించి చెప్పి ఆవేదన చెందారు. మమత ఒక ప్రముఖ మలయాళ నటుడితో ప్రేమలో ఉన్న సమయంలో ఎదుర్కొన్న చేదు అనుభవాన్ని బయటపెట్టారు.ఓవైపు క్యాన్సర్ వంటి ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్న క్లిష్ట సమయంలోనే ఆ నటుడితో ప్రేమలో ఉన్నానని చెప్పిన మమత, అతడికి అప్పటికే వేరే అమ్మాయితో నిశ్చితార్థం జరిగిందని.. ఆ విషయాన్ని దాచిపెట్టి తనను మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాదు తన మ్యారేజ్ లైఫ్ లో కలతల గురించి బహిరంగంగా మాట్లాడారు. తాను రెండో పెళ్లి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. 2011లో తన చిన్ననాటి స్నేహితుడు ప్రజిత్ పద్మనాభన్‌ను వివాహం చేసుకున్న మమత మనస్పర్థల కారణంగా కేవలం ఆరు నెలల్లోనే విడిపోయారు. 2012లో వారు అధికారికంగా విడాకులు తీసుకున్నారు. ఇటీవల సుహాసిని మణిరత్నం నిర్వహించిన ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. సరైన వ్యక్తి దొరికితే మళ్లీ పెళ్లి చేసుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని మమతా మోహన్ దాస్ వెల్లడించారు.నటిగా మమత కెరీర్ మ్యాటర్ కి వస్తే... ప్రస్తుతం విభిన్న పాత్రలలో నటిస్తూ బిజీగా ఉన్నారు. మైడియర్ సిస్టర్, 3 కంట్‌రీస్,జూతన్, ఓ మై విళిగల్ వంటి చిత్రాలలో మమతా మోహన్ దాస్ నటిస్తున్నారు. మై డియర్ సిస్టర్ తమిళ చిత్రం. ఇందులో మమత టిప్పర్ లారీ డ్రైవర్‌గా.. పక్కా ఫెమినిస్ట్ పాత్రలో నటించారు. మలయాళంలో సూపర్ హిట్ అయిన టూ కంట్రీస్ సీక్వెల్ 3 కంట్రీస్ లో దిలీప్ సరసన నటిస్తున్నారు. భద్రన్ దర్శకత్వంలో రూపొందుతున్న మలయాళ చిత్రం జూతన్ ఈ ఏడాదిలోనే విడుదల కానుంది. ప్రభుదేవాతో కలిసి నటిస్తున్న ఓమై విళిగల్ సినిమా కూడా షూటింగ్ దశలో ఉంది. ఇక గాయనిగా కెరీర్ మ్యాటర్ కి వస్తే.. నటనతో పోలిస్తే పాటల సంఖ్య తగ్గించినప్పటికీ, తనకు నచ్చిన ప్రత్యేకమైన సాంగ్స్, మ్యూజిక్ వీడియోలలో పాడుతున్నారు.

# యాక్టింగ్‌లో తోపు.. కానీ విశ్వక్‌కు ఎందుకలా?



వైవిధ్యమైన కాన్సెప్ట్స్ ఎంచుకుంటూ, ప్రతి సినిమాలో కొత్తగా కనిపించాలనే ప్రయత్నం చేసే హీరోల లిస్ట్ లో విశ్వక్ పేరు కచ్చితంగా టాప్ లో ఉంటుందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. తనదైన స్టైల్, నేచురల్ యాక్టింగ్ తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న విశ్వక్ కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంది. కానీ ఇటీవల ఆయన సినిమాల విషయంలో మాత్రం ఆశించిన స్థాయి ఫలితాలు రావడం లేదు.రీసెంట్ గా విడుదలైన ఫంకీ మూవీ పరిస్థితి కూడా అదే రేంజ్ లో సాగుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. నిజానికి విశ్వక్ సినిమా అంటే యూత్ ఫుల్ ఎనర్జీ, వినూత్న కథ, రియలిస్టిక్ యాక్టింగ్ అని అంతా ఫిక్స్ అయ్యారు. గతంలో ఆయన చేసిన కొన్ని చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు సాధించాయి. ముఖ్యంగా మాస్, యూత్ ఆడియన్స్ ను ఆకట్టుకునే కథలతో ఆయన తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.అయితే రీసెంట్ గా వచ్చిన సినిమాలు మాత్రం అంచనాలను అందుకోలేకపోతున్నాయి. తాజాగా వచ్చిన ఫంకీ మూవీపై కూడా మంచి హైప్ ఏర్పడింది. టైటిల్, పోస్టర్లు, ప్రమోషన్స్ చూసి ఒక డిఫరెంట్ ఎంటర్టైనర్ గా ఉంటుందని ఫ్యాన్స్ భావించారు. కానీ థియేటర్లలో విడుదలైన తర్వాత మాత్రం రెస్పాన్స్ మిక్స్ డ్ గా వస్తోంది. స్టోరీ స్లోగా సాగడం, ఎమోషనల్ గా కనెక్షన్ తగ్గిపోవడం, కొన్ని సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోవడం వంటి అంశాలు మైనస్ గా మారినట్లు అంతా చెబుతున్నారు.కానీ ఒక విషయంలో మాత్రం అందరూ ఒకే అభిప్రాయానికి వస్తున్నారు. అది విశ్వక్ సేన్ యాక్టింగ్. ప్రతి సీన్ లో కూడా ఆయన తన రోల్ లో పూర్తిగా ఒదిగిపోయి నటించారని ప్రేక్షకులు చెబుతున్నారు. కామెడీ, ఎమోషన్, యాక్షన్ ఏదైనా సరే.. ఆయన వరకు ఆయన న్యాయం చేశారని కొనియాడుతున్నారు. అయితే యాక్టింగ్ సూపర్.. కానీ రిజల్ట్ ఎందుకలా? అనే విషయంపై డిస్కస్ చేసుకుంటున్నారు.కొంతమంది అయితే స్టోరీల సెలెక్షన్ లో మరింత జాగ్రత్త అవసరమని సూచిస్తున్నారు. మంచి నటుడికి సరైన స్క్రిప్ట్ పడితేనే సక్సెస్ సాధ్యమవుతుందని అంటున్నారు. ప్రయోగాలు చేయడం మంచిదే కానీ, ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగా కమర్షియల్ అంశాలు కూడా ఉండాలని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు విశ్వక్ తన స్టైల్ ను వదిలిపెట్టకుండా కొత్త కథలను ట్రై చేయడం గ్రేట్ అని అభిమానులు చెబుతున్నారు.ఒక్క హిట్ పడితే మళ్లీ ట్రాక్ లోకి వచ్చేస్తారనే నమ్మకం కూడా వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా యాక్టింగ్ పరంగా మంచి మార్కులు కొడుతున్న విశ్వక్ కు బాక్సాఫీస్ వద్ద మాత్రం అదృష్టం కలిసి రావడం లేదనే చెప్పాలి. ఇకపై ఆయన ఎంచుకునే కథలు, ప్రాజెక్టులు ఎలా ఉంటాయో చూడాలి. సరైన కథ దొరికితే మరోసారి భారీ విజయంతో ప్రేక్షకుల ముందుకొచ్చే స్టామినా విశ్వక్ లో ఉందని చెప్పడంలో నో డౌట్.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM